Published from Kadapa
RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి. చీఫ్ ఎడిటర్ 95021 16677

కడప KADAPA
సంపుటి:01 | సంచిక:250 | గురువారం | ఆగష్టు 21, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.250 | Thursday | 21 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## వ్యక్తిగత దాడికి అవకాశం లేదు : జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వ్యక్తిగత దాడికి అవకాశం లేదని ఇండియా బ్లాక్ అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పోటీ ఆరోగ్యకరంగా గౌరవ ప్రదంగా, మంచి పోటీగా నిలుస్తాయని అన్నారు. ఇరువురి మధ్య పోటీని పోరాటంగా పిలిచేందుకు ఆయన నిరాకరించారు. జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వ్యక్తి కాగా, ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ తమిళనాడుకి చెందిన సీనియర్ బిజెపి నేత కావడంతో.. ఉపరాష్ట్రపతి పోరుతో ఇరు రాష్ట్రాల మధ్య పోటీ వాతావరణం నెలకొందన్న కథనాలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. వీటిపై జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఇరువురం వ్యక్తిగతంగా దాడి చేసుకోమని అన్నారు. తాను ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయనని, రాధాకృష్ణన్ కూడా వ్యాక్తిగతంగా దాడి చేయరని ఆశిస్తున్నానని అన్నారు. ఆయన చాలా అనుభవజ్ఞుడు, చాలా కాలంగా ఇక్కడ ఉన్నారని, రెండు-మూడు రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్నారని ఇది మంచి పోటీ అవుతుందని, వ్యక్తిగత పోరాటం కాదని అన్నారు. ఇది తమిళనాడు తెలంగాణ కాదని, మేమిద్దరం భారత పౌరులమని అన్నారు. తమిళనాడు మరియు తెలంగాణకు ప్రత్యేక పౌరసత్వం లేదని అన్నారు.

# రెండో ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి



♦రోడ్లపైకి చేరుకొని ప్రవహిస్తున్న వరద ఉధృతి ♦జలదిగ్బంధంలో చిక్కుకున్న దాదాపు 30 గ్రామాలు♦భయంగుప్పిట్లో మగ్గుతున్న లోతట్టు గ్రామాల ప్రజలు♦సహాయక చర్యలు కోసం లాంచీలు, నాటు పడవలను సిద్ధం చేసిన అధికారులు♦వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసిన అధికారులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణ ప్రభావంతో గోదావరి శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి శబరి నదులు ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. ఉధృతంగా పెరుగుతున్న గోదావరి వరద భద్రాచలం వద్ద బుధవారం సాయంత్రానికి 45 అడుగులకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను దాటి నిదానంగా ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి భద్రాచలం వద్ద రెండోవ ప్రమాద హెచ్చరికకు చేరువగా ప్రవహించవచ్చునని సిడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా వి ఆర్ పురం మండలం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి బుధవారం నాటికి 17.98 మీటర్ల కు చేరుకొని రెండోవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది.

మిగతా 2లో











## ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ నామినేషన్

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ బుధవారం ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, జెపి నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, నామినేషన్ దాఖలు చేసే ముందు పార్లమెంటు ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఛత్రపతి శివాజీ మహరాజ్, మహాత్మా జ్యోతిరావ్‌పూలే, రాణి లక్ష్మీభాయి, బిఆర్ అంబేద్కర్, భగవాన్ బిర్సా ముండా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## పిఠాపురం ఆడపడుచులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కానుక

2లో

♦స్టార్టప్ లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ♦అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు ♦రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు ♦ఆర్టీఐహెచ్ ప్రారంభంలోనే ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్ లకు రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు♦24 గంటల్లో రికార్డు స్థాయిలో 1,67,321




# ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రా

### రిజిస్ట్రేషన్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు.

బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.."రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం.

అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్ లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్ లో ఇన్నోవేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి.

మిగతా 2లో

# స్త్రీ శక్తి పథకం భారం కాదు, బాధ్యత

♦స్త్రీ శక్తి పథకం ఎప్పుడెప్పుడా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూసారు ♦సినిమా సక్సెస్ మీట్ లాగా స్త్రీ శక్తి సక్సెస్ మీట్ పెట్టడం సంతోషం ♦సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో ఒకదాన్ని మించి ఒకటి ఇస్తున్నాం ♦ఎక్కువమంది లబ్దిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి స్త్రీ శక్తి పథకం విజయవంతం♦మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ:-


స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆర్టీసీ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మీడియాతో మాట్లాడారు."స్త్రీ శక్తి పథకం ఎప్పుడొస్తుందా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూశాయి. ఇప్పుడు సినిమా సక్సెస్ మీట్ లాగా, స్త్రీ శక్తి సక్సెస్ మీట్ నిర్వహించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన అన్నారు.మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకదాన్ని మించి ఒకటి ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి అని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి



పొందుతున్నారని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా అమలు స్త్రీ శక్తి పథకం ప్రారంభించి

మిగతా 2లో

## రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు: బొత్స సత్యనారాయణ



2




# అరాచక పాలనపై నా పోరాటం కొనసాగుతుంది..

### అక్రమ కేసులు, అరెస్టులతో బెదిరించాలనుకోవడం అవివేకం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి, నెల్లూరు:

కూటమి ప్రభుత్వ అరాచక పాలనపై వైయస్ఆర్‌సీపీ తరుపున తన పోరాటం కొనసాగుతుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకు సహించలేక అక్రమ కేసులు, తప్పుడు అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం ద్వారా వేధిస్తే భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ప్రజల కోసం నినదించే గళాలను నొక్కేయాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు.

మిగతా 2లో



## కర్నూలు జిల్లాలో విషాదం.. ఆరుగురు విద్యార్థుల మృతి

ప్రజాభూమిప్రతినిధి,కర్నూలు:

కర్నూలు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు.

అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. ఆరుగురు చిన్నారుల మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

## నీటికుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృత్యువాత..వైయస్ జగన్ దిగ్భ్రాంతి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి ఆరుగురు ఐదో తరగతి విద్యార్థులు మరణించడం అత్యంత విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ అన్నారు. ఈత కోసం వెళ్ళిన విద్యార్థులు ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి చనిపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్‌ను పొందాల్సిన విద్యార్థులు ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ప్రజాభూమి

గురువారం ,ఆగష్టు 21, 2025

2


# సంపాదకీయం

## విజయవాడ వెస్ట్ పాలిటిక్స్..అర్థమైతే ఒట్టు..!?




'విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలు ఎవరికీ అర్థం కావడం లేదు'' అనే మాట జోరుగా వినిపిస్తోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ఎక్కడి నుంచి బిజెపి తరపున ప్రముఖ పారిశ్రామికవేత్త కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి విజయం దక్కించుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులు నియోజకవర్గంలో చిన్న చిన్న పనులు చేసినప్పటికీ ఆ తర్వాత యాక్సిడెంట్ అవ్వ డంతో ఆయన హైదరాబాద్‌కే పరిమితం అయిపోయారు. ఇప్పుడు సుమారు ఆరేడు నెలలుగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కనిపించడం లేదనే టాక్ వినిపించడంతోపాటు, అసలు పనులు కూడా కావడం లేదు అన్నది ప్రజల నుంచి వస్తున్న విమర్శ. ఇదిలా ఉంటే రాజకీయంగా చూసుకున్నా ఇక్కడ పెద్ద యాక్టివిటీ అయితే ఏమీ కనిపించడం లేదు. బిజెపి తరపున పెద్దగా నాయకులూ లేకపోవడం, ఉన్న వారిలోనూ ఎక్కువ మంది టిడిపి నాయకులే కావడం, వారిలోనూ అంతర్గతంగా విభేదాలు ఉండడంతో ఎవరు నియోజకవర్గంలో పర్యటించడమే లేదు. ప్రజలను కలుసుకోవడం కూడా లేదు. వాస్తవానికి నియోజకవర్గం ఏదైనా, ఎవరు ప్రాతినిధ్యం వహించినా.. కూటమి ప్రభుత్వం తరపున చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు టిడిపి నాయకులకు సూచించారు. దీంతో మిత్రపక్షాల తరపున అభ్యర్థులుగా ఉన్న నియోజకవర్గాల్లో సైతం టిడిపి నేతలు సుపరిపాలనలో తొలి అడుగు అలాగే తల్లికి వందనం వంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తున్నారు.

కానీ, విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో మాత్రం ఎవరు ముందుకు రాలేదు. ఎవరూ పట్టించుకోవడం కూడా లేదు. అదేమంటే బిజెపి వైపు వేళ్లు చూపిస్తున్నారు. మరో చిత్రమైన విషయం ఏంటంటే విజయవాడలో అంతో ఇంతో బలంగా ఉన్న బిజెపి నాయకులు కూడా వెస్ట్ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం. అదేవిధంగా ఇక్కడి రాజకీయాలను కనీసం ప్రస్తావించకపో వడం. ఎమ్మెల్యే వ్యవహారాన్ని కూడా పట్టించుకోకపోవడం వంటివి ఆసక్తిగా మారాయి. నిజానికి బిజెపి గతంలో కూడా ఇక్కడ విజయం దక్కించుకుంది. కాబట్టి, అంతో ఎంతో బలమైన నియోజకవర్గంగా విజయవాడ వెస్ట్ బిజెపికి కలిసి వస్తుంది.మార్వాడీలు అదేవిధంగా బ్రాహ్మణ సామాజిక వర్గం ఈ నియోజకవర్గంలో ఎక్కువగా బీజేపీకే మద్దతు పలుకుతున్నాయి. అలాంటప్పుడు పార్టీని సంస్థగతంగా డెవలప్ చేసుకునేందుకు ఉన్న అవకాశాలను రాష్ట్రంలోని బిజెపి నేతలు ఉపయోగించుకోవడం లేదన్న చర్చ జరుగుతుంది. ఇది ఎంతవరకు సమంజసం. ఎమ్మెల్యే లేకపోయినంత మాత్రాన పార్టీని, ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే వారే లేరా? ప్రజల సమస్యలను పరిష్కరించే వారే కనిపించడం లేదా? అనేది స్థానికంగా జరుగుతున్న చర్చ.

టిడిపి విషయానికి వస్తే పదవుల విషయంలో ఏర్పడిన పేచీ నాయకులను పార్టీకి దూరం చేసింది.గతంలో బుద్ధ వెంకన్న సహా జలీల్ ఖాన్ వంటి వారు మీడియా ముందుకు వచ్చి పార్టీ తరఫున గళం వినిపించేవారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికీ తమను పట్టించుకోవడంలేదని, తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని భావిస్తున్న నాయకులు సైలెంట్ అయిపోయారు. మొత్తంగా చూస్తే వెస్ట్ నియోజకవర్గంలో రాజకీయ వ్యవహారాలు ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కూటమి రాజకీయాలు ఎవరికీ మింగుడు పడడం లేదు. మరి ముందు ముందు ఏం జరుగుతుందో చూడాలి.


మొదటిపేజీ తరువాయి




## రెండో ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి

విఆర్ పురం వద్ద ప్రవహిస్తున్న వరద ఉద్ధృతి మంగళవారం నుంచే మొదటి ప్రమాద హెచ్చరికను (16.74 మీటర్లు) దాటి ప్రవహిస్తుంది. విఆర్ పురం కి ఇటు శభరినది కూడా ఉధృతంగా ప్రవహించడం వల్ల, భద్రాచలం కంటే ఇక్కడ ముందే మొదటి ప్రమాద హెచ్చరికను దాటింది, పెరుగుతున్న ఈ వరద ఉధృతి చూస్తుంటే రెండో ప్రమాదం హెచ్చరికను కూడా దాటే అవకాశం కనిపిస్తుంది. గోదావరి శబరి నదులు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు రెండు నదులకు వరద ఉధృతి పెరుగుతూ వస్తుంది. వి ఆర్ పురం వద్ద శబరి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల భద్రాచలం కంటే ఇక్కడ ఎక్కువ రిడింగ్ నమోదవుతుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల మండలంలోని పలుచోట్ల రహదారుల పైకి వరద నీరు చేరుకొని ప్రవహిస్తున్నాయి. మండలంలోని రామవరం రామవరప్పాడు గ్రామాల మధ్య గల వాగు నుంచి వరద నీరు రోడ్డుపైకెక్కి ప్రవహిస్తుంది, అదేవిధంగా తుష్టివారిగూడెం, అడవి వెంకన్నగూడెం గ్రామాల మధ్యలో కూడా వరద నీరు రోడ్డుపైన ప్రవహిస్తుంది, చింతరేవుపల్లి కన్నాయి గూడెం గ్రామాల మధ్య కూడా రోడ్డుపైకి వరద నీరు చేరుకుంది, శ్రీ రామగిరి, సీతంపేట గ్రామాల మధ్య కూడా రోడ్డుపైకి వరద నీళ్లు చేరుకొని ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరుకొని ప్రవహించడం వల్ల దాదాపు 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతి ప్రభావంతో చింతూరు విఆర్ పురం మండలానికి రాకపోకలు నిలిచిపోయాయి, అదేవిధంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న 30 గ్రామాలకు, మండల కేంద్రానికి రాక పోకలు నిలిచిపోయాయి, అత్యవసర పరిస్థితుల్లో మండలానికి రాకపోకలు నిర్వహించేందుకు అధికారులు మర పడవలను ఆయా గ్రామాల వద్ద సిద్ధంచేసి ఉంచారు.

## ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రా

వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి." అని సీఎం వివరించారు.

**ఇంటికో పారిశ్రామిక వేత్త**

"ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామిక వేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధింటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం." అని చంద్రబాబు చెప్పారు.

**సంపద ఫుల్... సంక్షేమం డబుల్"**

మరింత సంపద సృష్టించాలి. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది... సంక్షేమం చేయవచ్చు. కమ్యూనిజం, కేపటలిజం ఏమీ ఉండదు. టూరిజమే ఉంటుంది. టూరిజం కూడా అత్యధిక ఉపాధి కల్పించే రంగం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యం. ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పీ4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. 704 పౌర సర్వీసులు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుతున్నాయి. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ..."స్టార్టప్ లకు ఎన్నో అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ కేంద్రాల ద్వారా ఆరోగ్యం, డిఫెన్సు, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో పరిష్కారాలకు అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ హబ్ ల ద్వారా స్థానిక, ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అంశాలకు పరిష్కారం దొరుకుతుంది. ఎన్నో ఆలోచనల సమాహారంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మారుతుందని ఆశిస్తున్నా. సీఎం చంద్రబాబు తన దార్శనికతతో కొద్ది సమయంలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు రూపం ఇచ్చారు." అని చెప్పారు.

**రికార్డుల స్థాయిలో రిజిస్ట్రేషన్లు**

ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్ ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు.

## స్త్రీ శక్తి పథకం భారం కాదు, బాధ్యత


మొదటిపేజీ తరువాయి


ఆరవ రోజుకే సుమారు 65 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సుమారు ₹25 కోట్లు ఖర్చయిందని, ఆ మొత్తం మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని వివరించారు.ఘాట్ రోడ్ల విషయంలో మొదట్లో వచ్చిన కొన్ని విమర్శలను గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. ప్రతిపక్షాల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు కూడా స్త్రీ శక్తి పథకం అమలును కొనియాడటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలు త్వరలోనే 750 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు రానున్నాయని, రాబోయే 4 ఏళ్లలో 2500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. వచ్చే 2 ఏళ్లలో పల్లె వెలుగు బస్సులలో కూడా ఏసీ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు.తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని ఘాట్ రోడ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు.bరాష్ట్ర బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు. మహిళలకు ప్రత్యేక గుర్తింపు  కండక్టర్ల కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పురుషులు ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలకు ప్రత్యేక గుర్తింపు కోసం స్మార్ట్ కార్డ్ జారీ చేసే ఆలోచన ఉందని మంత్రి ప్రకటించారు. పెట్టుబడులపై స్పష్టత  పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించడంలో భాగంగా మాత్రమే భూములను కేటాయిస్తున్నామని, ఆ భూములు పూర్తిగా ఏపీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నవే అని స్పష్టం చేశారు.మా పూర్వజన్మ సుకృతం  ఈ పథకం అమలు చేయగలగడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం. స్త్రీ శక్తి భారం కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. మహిళల ఆశీస్సుల వలననే చంద్రబాబు గారు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అయ్యారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణం" అని అన్నారు.ఈ సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎండీ ద్వారక తిరుమల రావు,ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అరాచక పాలనపై నా పోరాటం కొనసాగుతుంది..


మొదటిపేజీ తరువాయి


ఎంతగా అణిచివేయాలని అనుకుంటే, అంతగా పైకి లేచి ఈ ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీస్తూనే ఉంటామని అన్నారు. ఇంకా'ఈ రాష్ట్రంలో ఎక్కడా లేని సాంప్రదాయాలను కూటమి ప్రభుత్వం పరిచయం చేస్తోంది. ఒకసారి జెడ్పీ చైర్మన్ గా, రెండుసార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసిన వ్యక్తిని నెల్లూరు చరిత్రలో ఇన్నాళ్లు జైల్లో పెట్టడం ఇదే ప్రథమం. నా మీద ఆరు సోషల్ మీడియా కేసులు పెట్టారు. వాటి మీద ఏడు పీటీ వారెంట్లు వేశారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నన్ను విమర్శించిన వారి మీద ఏనాడూ కేసు పెట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నామీద నమోదైన కేసుల్లో విచారణ జరిపి చార్జిషీట్ కూడా ఫైల్ చేయడం జరిగింది. ఏడాది తర్వాత ఎంక్వయిరీ పేరుతో చార్జిషీట్ రీ ఓపెన్ చేశారు. ఇది ఎంత హాస్యాస్పదంగా ఉందంటే.. 'ఓట్ల కోసం నేను లిక్కర్ పంచుతుంటే, ఒక వ్యక్తి ఇది తప్పని నన్ను ప్రశ్నిస్తే.. నేను అతడి మీద దాడి చేయించానని' నా మీద కేసు పెట్టారు. ఈ సంఘటన జరిగినట్టు పత్రికల్లో కానీ, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో కానీ ఎక్కడా వార్తలు రాలేదు. సర్వేపల్లి రిజర్వాయర్‌లో మట్టిని బాంబులు పెట్టి పేల్చానని నామీద అక్రమ కేసు పెడితే దానిపై మెజిస్ట్రేట్ రిమాండ్ నిరాకరించారు. వారు పెట్టిన కేసులు ఇంత చిత్రవిచిత్రంగా ఉన్నాయని చెప్పడానికి ఇవే ఉదాహరణలు. నేను తప్పు చేయలేదని బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించానే కానీ, ఎక్కడా ఆరోగ్యాన్ని సాకుగా చూపించి కోర్టును అభ్యర్థించలేదు. నెల్లూరు చరిత్రలో ఎన్నడూ ప్రజాప్రతినిధుల ఇంటి మీద దాడి జరగడం చూడలేదు. అలాంటిది మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి మీద దాడి చేసిందే కాకుండా ఆయన మీదనే కేసులు పెట్టి ఆయన ముఖ్య అనుచరులను జైలుకు పంపారు. ఇలాంటి విపరీత ధోరణులు, వింత పోకడల మీద రాబోయే రోజుల్లో తప్పకుండా మాట్లాడతా.

ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధం:ఈ జైళ్లు, కేసులు, అరెస్టులు తాత్కాలికంగా మమ్మల్ని నిలువరించగలవేమో కానీ లక్ష్యం చేరకుండా మమ్మల్ని ఏమాత్రం అడ్డుకోలేవు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాడుతూ వైయస్సార్సీపీ బలోపేతం కోసం కృషి చేస్తా. ప్రభుత్వంపై పోరాటం చేసే విషయంలో మా పంథా కొనసాగుతుంది. కేసులకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదు. ప్రభుత్వ విధానాలపై పోరాటానికి నేను మానసికంగా, శారీరకంగా సిద్ధంగానే ఉన్నా. పార్టీ కార్యకర్తలందరికీ అండగా ఉంటా. - వైయస్ జగన్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు:నా కుటుంబం కష్టాల్లో ఉందని, నా అనుకున్న వారి కోసం అండగా నిలబడాలని కూటమి పెట్టిన ఆంక్షలను సైతం లెక్కచేయకుండా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్  జైల్లో ఉన్న నన్ను పరామర్శించేందుకు రావడం మాకు మరింత స్థైర్యాన్నిచ్చింది. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, చంద్రబాబు చేస్తున్న కుట్రలు, మోసాలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా ఇలాంటి అరెస్టులు చేసి కొన్నాళ్లు ఆయన ఉపశమనం పొందుతాడేమో కానీ, చివరికి వీటన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టంగా చెబుతున్నా. సర్వేపల్లిలో సోమిరెడ్డి, ఆయన కుమారుడి దోపిడీకి నేను జైల్లో ఉన్న మూడు నెలలు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. వీటన్నింటి మీద భవిష్యత్తులో విచారణ జరుగుతుంది. ఎవరు ఎంత తిన్నారో అంతా కక్కిస్తాం. నాకోసం, నేను జైల్లో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడిన నా కుమార్తె పూజితతో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు "తెలిపారు.

## రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు: బొత్స సత్యనారాయణ

ప్రజాభూమిప్రతినిధి,విజయనగరం:

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, ఏ వర్గం కూడా ప్రభుత్వ పనితీరుతో సంతోషంగా లేదని ఆయన విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే విషయంలో తమకు రెండు నాల్కల ధోరణి లేదని బొత్స స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీతో ప్లాంట్ అప్పులు తీర్చిన తర్వాత దాన్ని ప్రైవేటుకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనల్లో చంద్రబాబు ఈ కీలక అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.అదేవిధంగా, ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాల అమలులో స్పష్టత కొరవడిందని బొత్స విమర్శించారు. సరైన కారణాలు లేకుండా అర్హులైన వితంతువులు, వికలాంగులకు పింఛన్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. 'తల్లికి వందనం' వంటి పథకాల్లోనూ కోతలు పెడుతున్నారని, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## పిఠాపురం ఆడపడుచులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కానుక

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి : పిఠాపురం నియోజకవర్గ ఆడపడుచులకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కానుకలు అందివ్వడానికి సిద్ధమయ్యారు. ఆగస్టు 22 శ్రావణ శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం ఆడపడుచుల కోసం శక్తిపీఠం పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వరా 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలను డిప్యూటీ సిఎం పంపిణీ చేయబోతున్నారు .

22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కాబోతున్నాయి.. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

ఒక్కో బ్యాచ్ కు ఒక్కో అమ్మవారి పేరునా అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు.. అంబిక భక్త బృందం ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు, భ్రమరాంబ భక్త బృందం 6.30 గంటల నుంచి 8 గంటలు వరకు, చాముండి భక్త బృందం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు, దుర్గ భక్త బృందం 9.30 నుంచి 11 గంటల వరకు, ఈశ్వరి భక్త బృందం 11 నుంచి 12.30 గంటల వరకు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత దాదాపు పదివేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందించనున్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ

3

గురువారం,21,ఆగస్ట్ 2025


# పేదలకు సహాయపడాలి..కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం

## సైకిల్ను బహుమతిగా ఇస్తున్న కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు నాగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

పేదలకు సహాయ పడాలన్నదే కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.కళ్ళే లలిత ట్రస్ట్ ప్రతి నెల పేదలకు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందనిఈక్రమంలో నిరు పేద కుటుంబానికి చెందిన ఓతండ్రి తన కుమార్తె చదువు అవసరతల కోసం సైకిల్ కావాలని ట్రస్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మీ హరీష్ దంపతుల దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు బుధవారం సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలోని కళ్ళే ట్రస్ట్ కార్యాలయంలో సదరు వ్యక్తి కుటుంబానికి సైకిల్ను వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత మా కుటుంబం



నుండి దూరం అయి 46నెలలు కావస్తున్నది.ఐనప్పటికీ పేదలను ఆదుకోవాలని ఆలోచనతో ప్రతి నెల ఇక్కడ అన్నసమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే కరోనా సమయంలో అనేక మంది బాధితులకు అండగా నిలుస్తూ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు.బుడమేరు వరద సమయంలో అనేకమందికి భోజన సదుపాయాలు కలిగించి, బియ్యం సరుకులు అందజేశామని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు జయదుర్గా, మేఘవాణి ు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే లక్ష్యసాధన : భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో సాధించుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గంభీరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివేకానంద జూనియర్ కాలేజీ (వేములవలస) ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విజయానికి కష్టపడడం ఒక్కటే మార్గమని చెప్పారు. ఆదాయం కంటే ఆత్మసంతృప్తి కోసం విద్యా బోధన చేస్తూ.. గ్రామీణ ప్రాంతంలో కాలేజీ నడుపుతూ ఆ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు. మనిషి పరిపూర్ణుడు కావడానికి విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు గర్వపడే స్థాయికి చేరుకోవాలని ఉద్బోధించారు. కాలేజీ కరస్పాండెంట్ పైడి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువతకు నాణ్యమైన విద్యను అందించడానికి కాలేజీని స్థాపించామని తెలిపారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు

## ఆర్పీ కుటుంబానికి వాసుపల్లి రూ.5000 చేయూత

### మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పేదల పెన్నిధి, దక్షిణ పేద ప్రజల ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తూర్పు కాపుకు చెందిన ఆర్. పి కుటుంబానికి రూ. 5000 చేయూతనందించారు. తన నిర్విరామ ఆర్థిక సహాయంలో భాగంగా 35 వార్డులో తూర్పు కాపు కులానికి చెందిన ఆర్పి చందక పైడిరాజు భర్త చందక కర్నా వెంకట్రావు ఇటీవల అకాల మృతి చెందడంతో వాసుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఏ సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం సర్వసాధారణం అన్నారు. కిడ్నీ సమస్యతో కొన్నేళ్లుగా మంచాన పడి భర్త మృతి చెందడం పట్ల విచారకరమన్నారు. మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆర్పి పైడ్రాజుకు వాసుపల్లి ధైర్యం చెప్పారు. తన సొంత నిధులతో దక్షిణ నియోజకవర్గ పేద ప్రజలకు తోచిన సహాయం అందించి అండగా నిలవడం తన బాధ్యతని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆదివిష్ణు రెడ్డి , సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు(బుజ్జి ), సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్ల విజయ్ (బుజ్జి ) తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలతో ఆంధ్రప్రదేశ్‌కి కొత్త వెలుగులు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రానికి అభివృద్ధి కొత్త దిశను చూపుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలోని ఉపకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ"ఈ రోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి. భవిష్యత్తు తరాల కోసం ఈ హబ్ మార్గదర్శక దీపంలా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.చంద్రబాబు దూరదృష్టి'ఇరవై ఏళ్ల క్రితం ఐటీ విప్లవాన్ని ఊహించి హైదరాబాదును సాంకేతిక ప్రపంచ పటంలో నిలబెట్టిన చంద్రబాబు దూరదృష్టి, నేడు అమరావతి నుంచి విశాఖపట్నం వరకు ప్రతిఫలిస్తోంది. కృత్రిమ మేధస్సు, స్టార్టప్ సంస్కృతి, వినూత్న వ్యాపారాల దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ఆయన విజన్ వల్ల ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందబోతోంది" అని ఆయన అన్నారు.

విశాఖపట్నం లో కేంద్రం" వి ఎన్ ఆర్ డి ఏ నిర్మించిన ది డెక్ భవనంలో ప్రారంభమైన విశాఖపట్నం ఉపకేంద్రం, సముద్ర తీర పట్టణానికి కొత్త అవకాశాలను తెరుస్తోంది. త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ అడుగుపెట్టడం ఖాయం. విశాఖపట్నం పారిశ్రామిక శక్తిగా మలచడంలో ఇది కీలకమ్కైన అడుగు" అని పల్లా అభిప్రాయపడ్డారు.

నారా లోకేష్ కృషి"రాష్ట్ర యువతకు దిశానిర్దేశం చేస్తూ, అమరావతిని క్వాంటం వ్యాలీగా, విశాఖను పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దడంలో మంత్రి నారా లోకేష్ కృషి విశేషం. యువతలో ఉత్సాహాన్ని రగిలిస్తూ, భవిష్యత్తు నాయకుడిగా ఆయన చూపుతున్న సమర్థత ప్రశంసనీయం" అని ఆయన అన్నారు.



## పెన్షన్ల రద్దుతో కార్యాలయాలకు పరుగులు పెడుతున్న దివ్యాంగులు

### -ఆందోళన పడొద్దు అంటున్న చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా పెన్షన్ రద్దు అయిన దివ్యాంగులు మండల పరిషత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలకు పరుగులు పెడుతున్నారు. ఏకంగా రూరల్ మండలం మలుగూరు గ్రామానికి చెందిన గంగమ్మ పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఆమెకు పెన్షన్ రద్దు చేయడంతో బంధువులు ఆమెను ఎత్తుకొని ఎంపిడిఓ సరస్వతి ముందు ఆమెను చూపిస్తూ, ఈమెకు పెన్షన్ రద్దు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా రూ.15000 పెన్షన్ వచ్చేదని, ఈ డబ్బుతో గంగమ్మకు అవసరమైన మందులను కొనుగోలు చేసేవారమని ఎంపిడిఓ ముందు బంధువులు మొరపెట్టుకున్నారు. మరో ఇద్దరు వికలాంగులు వారు వాడే వీల్ చైర్ లతో వచ్చి తమకు సైతం పెన్షన్ రద్దు చేశారని ఎంపిడిఓ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పురపాలక సంఘ వ్యాప్తంగా పెన్షన్ రద్దు అయిన దివ్యాంగులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునల ముందు వారికి జరిగిన అన్యాయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ మొరపెట్టుకున్నారు. ఆయా కార్యాలయాల్లో పెన్షన్ రద్దు అయిన వారందరూ పెన్షన్లు పునరుద్ధించాలని వినతులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ ఈ విషయమై ఉన్నతాధికారులతో ఫోన్ లో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ల విషయంలో నకిలీ సదరం సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్నారని, దీంతో అర్హులుగా ఉన్న వారికి సైతం అన్యాయం జరుగుతోందని, ఏ ఒక్కరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రీ వెరిఫికేషన్ చేసి పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## పొగాకు ఉత్పత్తులను అమ్మడం చట్ట వ్యతిరేకం

### ఎస్సై. తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను అమ్మడం చట్ట వ్యతిరేకమని ఎస్సై. తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, డిఎస్పీ మురళి నాయక్ సూచనల మేరకు, సీఐ నరసింహులు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని పాఠశాలల సమీపంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించి, పొగాకు ఉత్పత్తులను అమ్మవద్దని ఎస్సై. తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. కడప రోడ్డు, పులివెందుల రోడ్డు నందు గల దుకాణాలపై ముమ్మరంగా తనిఖీలు చేశారు. మత్తు పదార్థాలకు సంబంధించిన పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ దారులను ఎస్సై. తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. అనంతరం గంజాయి వినియోగ ప్రాంతాలను, బహిరంగ మద్యపానం సేవించే ప్రాంతాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎవరైనా బహిరంగ మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహమ్మద్ అలీ, వెంకటేష్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు 'మార్గదర్శి'గాకమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి, తిరుపతి




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఏడు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు. పేదలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలపాలని ఉద్దేశ్యంతో చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య భాగస్వాములై నిరుపేదలైన ఏడు కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకుని చలించిపోయారు. ఓ చిన్నారికి తండ్రి, తల్లి లేకపోవడం తెలుసుకుని, మీ కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని చిన్నారికి విద్యను, తండ్రి లేని ఇద్దరు పిల్లలకు, తండ్రి లేని మరో బాలికకు విద్యను, అందిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని ఓ కుటుంబానికి ఇల్లు ఇప్పిస్తానని, జీవనోపాధి కోసం ఒకరికి తోపు బండి, కిరాణా షాపు పెట్టుకునేందుకు తను ఆర్థికంగా సాయం అందించేందుకు కమిషనర్ ఎన్.మౌర్య అంగీకరించారు. ఇందుకు బంగారు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. నగరంలోని పేదలను (బంగారు కుటుంబాలు) ఏదో విధంగా సాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## సింగల్ విండ్ పద్ధతిలో వినాయక మండపాలకు అనుమతి.

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజా భూమి,తిరుపతి

తుడా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వాళ్ళు మహోత్సవ కమిటీని సంప్రదించి అనుమతులు పొందాలని ఆయన కోరారు. ఈ నెల 27వ తేది జరిగే వినాయక చవితిని సాంప్రదాయబద్ధంగా చేసుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన చెబుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన వినాయక విగ్రహాల స్థానంలో మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 31 వ తేది నిమజ్జనం చేయాలని నిర్ణయించినందున ప్రజలంతా ఆ రోజు కేటాయించిన సమయం ప్రకారం మండపాల నుంచి విగ్రహాలను వినాయక సాగర్ కు తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారయంత్రాంగం చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణకు



సంబంధించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఈ కాల్ సెంటర్ కు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఉచితంగా ఇస్తామని ఆమె తెలిపారు. గత ఏడాది ఐదు వందల అప్లికేషన్లు వచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విగ్రహ మండపాల ఏర్పాటు చేసుకోవడంతో పాటు నిమజ్జనానికి సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ హితమైన విగ్రహాలను ప్రజులు పూజించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సాగర్ లో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పోరేటర్ అన్నా అనిత, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ దుర్గమ్మ కి అన్నదానానికి విరాళం

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఆర్ మురళి శ్రీనివాస్ భార్య నాగ సౌజన్య కుమారుడు ప్రణవ్ అర్జున్ పేరు మీద రూ. 1,00,116 లను అన్నదాన పథకమునకు ఆలయ అధికారులను కలిసి విరాళం సమర్పించారు.

## బలం లేని చోట పోటీలో నిలిపి తెలుగువారిని అవమానిస్తున్న కాంగ్రెస్

### రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తెలుగువారిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం పూర్తిగా రాజకీయ నాటకం తప్ప మరేదీ కాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన ఇండియా కూటమి, ముఖ్యంగా కాంగ్రెస్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బలం లేనిచోట, ఎలాగో ఓడిపోయే పోటీకి ఒక గౌరవనీయుడైన న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ముందుకు తెచ్చి పోటీలోకి నిలిపి అవమానించడమే అన్నారు. జీవితాంతం నిష్పక్షపాతంగా సేవ చేసిన వ్యక్తిని కేవలం స్వార్థ రాజకీయాల కోసం బలి పీఠంపై కూర్చోబెట్టడం కాంగ్రెస్ పార్టీ తెలుగు వారికి చేసిన తీరని అన్యాయం అని అన్నారు. అంతేకాకుండా తెలుగు, తమిళ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. గెలిచే అవకాశం ఉన్నప్పుడు మాత్రం పదవులు తమ కుటుంబ సభ్యులకు కేటాయించుకోవడం కాంగ్రెస్ నాయకుల సహజ స్వభావమని ఆయన ఎద్దేవా చేశారు. గౌరవనీయులు వెంకయ్యనాయుడు ని ఉపరాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ అని, తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడగలిగేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమేనని రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. దేశానికి మేలు చేసే నిజమైన రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని, అలా కాకుండా ముసుగులో నాటకాలు ఆడే కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అలాగే ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగి.. దేశం కోసం ధర్మం కోసం పాటుపడుతున్న గొప్ప నేత.. పీ. రాధాకృష్ణన్ ఆయనను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా తన వైఖరిని మార్చుకుని రాధాకృష్ణన్ కి మద్దతు తెలపాలని సూచించారు.

## బొందలపాడు మాల్యవంతునపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



బొందలపాడు, మాల్య వంతుని పాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారిని కే.బుజ్జి బాయ్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి వరి పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలి అని తెలియజేశారు. పోషక పదార్థలోపనివారనకు నారు పెరుగుదలకు లీడర్ నీటికి 5 గ్రాముల 19:19:19 కలిపి పిచికారి చేయాలి. నాట్లు వేసే దశ నుంచి దుబ్బుదశలో ఉన్న పొలంలో వర్షాలకి ఆకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఉంది. ఈ తెగులు నివారణకు ఎకరానికి 15 కిలోల పోటాష్ ఎరువు వేయాలి. పై పాటుగా 25-30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు ఒక గ్రామ్ ప్లాన్టామైసిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామ చంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 19 లక్షల 47వేల 083 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే .కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈకార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం,21,ఆగస్ట్ 2025


# గుంతల మయంగా రహదారులు

## మరమ్మత్తు పనుల్లో నాణ్యత లోపాలు

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో రహదారులు పరిస్థితి రోజురోజుకీ గుంతల మయంగా మారడంతో, వాహనదారులు ఒకంత అవస్థల పాలవటం జరుగుతుంది. ఇటీవల జరిగిన మరమ్మత్తు పనుల్లో నాణ్యత లోపాల కారణంగానే ఈ పరిస్థితి నెలకొంటుందన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. మరమ్మత్తులు చేయకముందు ఒక గొంతే ఉండేదని, మరమ్మత్తులు చేశాక అదే ప్రాంతంలో నాలుగు గుంతలు ఏర్పడ్డాయని ఎద్దేవా చేస్తున్నారు. దీనిని బట్టి సదరు గుత్తేదారు లు రహదారి మరమ్మత్తు పనుల్లో ఏ విధమైన నాణ్యత ప్రమాణాలు పాటించారో చూపరులకు ఇట్టే అర్థమవుతుంది. ఈ పరిస్థితి సంబంధిత శాఖ అధికారులకు అర్థం కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కేవలం కాసులకు కక్కుర్తి పడి ప్రజాదనాన్ని, దోచుకునే దాంట్లో అధికారులు పాత్ర ఉందన్నది వేలేరుపాడు మండలంలో జరిగిన రహదారి మరమ్మత్తు పనులను చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

# ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

ప్రజాభూమి , వేలేరుపాడు



గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రధానంగా ముంపున గురయ్యే గ్రామాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచించారు. బుధవారం పెరుగుతున్న గోదావరి వరదను దృష్టిలో పెట్టుకొని, వేలేరుపాడు మండలంలోని పలు ముంపు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, వరద పెరుగుతున్నందున మీరంతా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, మీతో పాటు పశువులను ముందుగానే సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని పేర్కొన్నారు. అధికారులకు సహకరించాలని వారి వారి సూచనల మేర తరలి వెళ్లాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట పలువురు సిఐలు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.


# వినాయక ఉత్సవాలకు తాత్కాలిక సిసి టీవీలు ఏర్పాటు చేసుకోవాలి!

## అనుమతులు ముందుగానే తీసుకోవాలి!

## జిల్లా అంతట సెక్షన్ 30 అమలులో ఉంటుంది!

## ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ కిషోర్ హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి





భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాల వలన ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని, ఆసౌకర్యం కలిగేలా శబ్ద కాలుష్యాలు.. వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు చేయకుండ ఆనందోత్సహాలు, భక్తి భావాలతో నిర్వహించుకోవాలని, జిల్లా ఎస్పీ కె ప్రతాప్ కిషోర్ ఐపీఎస్ వారు తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీల వారు పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలి అని, పోలీస్ వారు వెరిఫై చేసిన అనంతరం పర్మిషన్ మంజూరు అవుతుందని, తెలిపారు. వినాయక మండపాలు వద్ద కమిటీ వారు నిర్వహించవలసిన విషయాలపై జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చారు

ఏలూరు జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ను ఉల్లంఘించిన వారిపై, సెక్షన్ 32 పోలీస్ ఆక్ట్ ప్రకారం లేదా 223 బి.ఎన్.ఎస సెక్షన్ ప్రకారం ఆరు నెలలు శిక్ష 1000 రూపాయలు ఫైన్ లేదా రెండు కూడా విధించబడతాయి.

1.వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు ముందుగా సంబంధిత పోలీసు అధికారుల అనుమతిని తీసుకోవాలి..

2.ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలి..

3.వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదు, తక్కువ శబ్దంతో స్పీకర్లను ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే వినియోగించాలి..

4.ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవ మండపాల వద్ద భక్తుల యొక్క క్యూ లైన్ లను పాటించే విధముగా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ వారు తీసుకోవాలి..

5.ఉత్సవ మండపాలు వద్ద విగ్రహాలకు భద్రతగా కమిటీ సభ్యులు రాత్రులు మండపాలు వద్దనే ఉండాలి..6.వినాయక నిమజ్జనం చేసే సమయాలను మరియు రూట్ మ్యాప్ ను ముందుగా పోలీసు వారికి తెలియ చేయాలి..7.వినాయక చవితి మండపాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఒక ప్రక్కగా పార్కింగ్ చేసే ఏర్పాట్లు ఉత్సవ కమిటీ చేయాలి..

8.ఉత్సవ మండపాలలో మండే స్వభావం కలిగినటువంటి వాటితో జాగ్రత్తలు తీసుకుంటూ విద్యుత్ అలంకరణల పట్ల తగిన జాగ్రత్తలు వహించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలి..9.ఉత్సవ కమిటీలు ఉత్సవ పందిర్లను ఏర్పాటు చేసుకునే విషయాలలో సంబంధిత అధికారులు యొక్క అనుమతిని పొందాలి..10.వినాయక ఉత్సవ మండపాల వద్ద గాని ఊరేగింపులలో గాని బాణసంచాను ఉపయోగించరాదు..

11.వినాయక నిమజ్జనం సమయంలో ఆశ్లీల డాన్సులను, డీజే శబ్దాలను నిరోధించాలి..

వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సహాయ సహకారాలను అందిస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ పోలీస్ డిపార్ట్మెంట్ సూచించే సూచనలు ఆదేశాలను పాటించి, ఆనందంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.వినాయక చవితి విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ వారు అన్ని శాఖల యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందాలి.పెద్ద విగ్రహాలను ఏర్పాటు చేసే మండపాలు వద్ద, తప్పనిసరిగా తాత్కాలిక సీసీటీవీ నిఘా మరియు పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలి. పై నిబంధన పాటించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# పోలవరం నిర్వాసితులకు ఉపశమనం

- ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు బదిలీ సమస్యకు పరిష్కారం
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని జాబ్ కార్డుల బదిలీ విషయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు.పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిర్వాసితులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకే జాబ్ కార్డులు మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని బదులిచ్చి ఆ దిశగా చర్యలు ప్రారంభించారు. ఈ ప్రక్రియ ద్వారా నిర్వాసితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.పాత గ్రామంలో జాబ్ కార్డు ఉన్నవారు, కొత్త ప్రదేశంలో లేక ఇబ్బందులు పడుతున్నవారు తమ ప్రాంత ఎంపీడీవోను వెంటనే సంప్రదించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో నిర్వాసితులకు సూచించారు. పాత గ్రామం, ప్రస్తుత నివాస ప్రదేశ వివరాలు, ఆధార్ కార్డు లేదా సంబంధిత ఆధార పత్రాలు 15 రోజుల వ్యవధిలో సమర్పించాలని, పూర్తి సమాచారం అందిస్తే అధికారులు పరిశీలించి, జాబ్ కార్డు ఇప్పుడు ఉన్న ప్రదేశానికి బదిలీ చేస్తారని ఎంపీ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవలసిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. పోలవరం నిర్వాసితులు ఇకపై ఉపాధి అవకాశాల విషయంలో ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫలాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేరేలా తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.ప్రజలు ఏదైనా సమస్య వచ్చినపుడు ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ 091 96181 94377, 091 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ తెలిపారు.

# దోమలు నివారణ ప్రతి ఒక్కరు చేపట్టాలి: డాక్టర్ సిహెచ్ సుమ

ప్రజా భూమి, కామవరపుకోట




దోమల నివారణ కోసం ప్రతి ఒక్కరు తగు చర్యలు తీసుకోవాలని పీహెచ్ ప్రధాన డాక్టర్ సిహెచ్ సుమ అన్నారు.

కామవరపుకోట మండలం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఆడమిల్లి మోడ్రన్ డిగ్రీ కాలేజీ నందు అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. దోమలు మనుషులను కొట్టడం వలన అనేక రకమైన వ్యాధులు వస్తాయని ముఖ్యంగా డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా వ్యాధులు వస్తాయని ఆమె అన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరులు నిల్వ ఉన్నచోట దోమలు గుడ్లు పెట్టి సంతాన ఉత్పత్తి చెంది అధిక మొత్తంలో దోమల సంఖ్య పెరగడంతో అవి మనుషులను కుట్టడం వలన విష జ్వరాలు మనుషులకు వ్యాప్తి చేస్తాయి అని అన్నారు. తీవ్రమైన అనారోగ్యాలకు గురి అవుతారు. ఈ వర్షాకాలంలో ఎక్కువగా మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా ముందుగానే మన ఇంటి పరిశుభ్రలను శుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిల్వ ఉన్నచోట బీచింగ్, ఫినాయిల్ వంటివి చల్లుకుంటే దోమలు ఎక్కువ వ్యాప్తి చెందకుండా నివారణ తీసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుమతో పాటు చింతలపూడి సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్, మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆరోగ్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న ముంపు గ్రామాలు

## ముంచుకొస్తున్న గోదావరి వరద.

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలు ఖాళీ చేస్తున్నారు. గోదావరి వరద గంట గంటకు పెరుగుతూ వస్తుండటంతో, అప్రమత్తమైన ప్రజలు స్వచ్ఛందంగానే, పలు వాహనాల్లో గృహోపకరణ సామాగ్రిని తరలిస్తున్న పరిస్థితి నెలకొంది . ఈ విధంగా ఇప్పటికే రేపాకగొమ్ము, తాటుకూరు గుమ్ము, తిర్లాపురం, నార్లవరం,



చిగురుమామిడి తదితర గ్రామాల ప్రజలు ,గోదావరి వరద గంట గంటకు పెరుగుతూ వస్తుండటంతో ,వారి వారి సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే మండల కేంద్రంతో పలు ముంపు గ్రామాలకు రహదారి సౌకర్యం బంద్ కావడంతో, సుదూర ప్రాంతాల నుంచి, చుట్టూ తిరిగి మండల కేంద్రానికి వచ్చి వారికి అవసర మగు



కూరగాయలు, నిత్యవసర వస్తువులు వంటివి కొనుక్కుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.వరద ముంచుకొస్తుండటంతో అధికార యంత్రాంగం సైతం అప్రమత్తమయింది. ఈ విధంగా వివిధ శాఖల అధికారులు ముంపు గ్రామాలకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా ఆదేశిస్తున్నారు.

# స్త్రీ శక్తి పథకానికి అపూర్వ స్పందన..

- ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని హేళన చేయడమే వైసీపీ పని..
- స్త్రీ శక్తి స్కీం విజయవంతం కావడంతో తట్టుకోలేకపోతున్న వైసీపీ పార్టీ..
- ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకానికి అపూర్వ స్పందన లభిస్తోందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు.. ఈ సందర్భంగా బుధవారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీ శక్తి ప్రభుత్వానికి భారం కాదు, బాధ్యత అని అన్నారు.. ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని అవహేళన చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుందని ఆయన మండిపడ్డారు.. దిగ్విజయంగా అమలవుతున్న స్త్రీ శక్తి పథకాన్ని చూసి కడుపుమంట తో ఓర్వలేకపోతుందని ఆయన మండిపడ్డారు.. రాష్ట్ర వ్యాప్తంగా 15 వ తేదీ 76,430 మంది, 16 వ తేదీ 10,84,303 మంది, 17 వ తేదీన 15,47,175 మంది, 18 వ తేదీన 18, 78, 625 మంది, 19 వ తేదీన 17,67,822 మంది అంటే సరాసరి రోజుకు రాష్ట్రంలో 18 లక్షల మంది చొప్పున మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు.. విజయవాడ జోన్ పరిధిలో 15 వ తేదీ 22,614 మంది, 16 వ తేదీ 2,87,178 మంది, 17 వ తేదీ 3,98,583 మంది, 18 వ తేదీ 4,94,062 మంది, 19 వ తేదీ 4,57,595 మంది మొత్తం మీద ఈ నాలుగు రోజుల్లో 16, 60,032 మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు.. ఈ పథకం ద్వారా మహిళలకు రోజుకు రూ.6.30 కోట్లు లబ్ధి చేకూరుతుందన్నారు.. ముఖ్యంగా ఆసుపత్రులకు, పుణ్య క్షేత్రాలకు వెళ్ళేవారు, చిరుద్యోగాలు చేసే మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు.. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు పై వైసీపీ నాయకులు వారి సలహాలు సూచనలు ఇవ్వాలే కానీ అక్కసుతో ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు.. మీడియా సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, జనసేన రవి, పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కి ఏపీ బిసి జె.ఎ.సి వినతి పత్రం



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

ఏపీ బిసి కులాల జె.ఎ.సి సంఘం ప్రతినిధులు ఈ రోజు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్, వై.ఎస్.ఆర్. పేర్లతో జిల్లాలు స్థిరపరచబడ్డాయని గుర్తు చేశారు.రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది బిసి ల ఆత్మగౌరవానికి ప్రతీకగా, బిసి చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్నపేరు ఆయన జన్మస్థలమైన శ్రీకాకుళం జిల్లాకు ఇవ్వాలని, దానిని "సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా"గా నామకరణం చేయాలని సంఘం తరపున అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఏపీ బిసి కులాల జె.ఎ.సి సంఘం అధ్యక్షులు డా. లంకా వెంకటేశ్వర్లు, ఏపీ బిసి ఓబీసీ ఎంప్లాయిస్ కమిటీ చైర్మన్ ఎస్.వి.ఆర్. విఠల్ కుమార్, లక్కోజు గోపాలచారి, ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా ఏపీ బిసి ఓబీసీ ఎంప్లాయిస్ కమిటీ చైర్మన్ పామర్తి యేసురాజు, ముదుగురు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# సిపిఐ ఒంగోలు మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ కార్యదర్శి- ధారయ

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఒంగోలు జరిగే సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ధారయ్య కోరారు.ఈనెల 28వ తేదీన ఒంగోలులో జరిగే రాష్ట్ర సిపిఐ మహాసభలు కు హాజరు కావాలని బుధవారం స్వర్ణ వారి గూడెం పంచాయతీ నిర్వాసిత గ్రామమైన కన్నాయి గుట్ట లో మహాసభ పోస్టర్ను ఆవిష్క రించినట్లు సిపిఐ మండల కార్యదర్శి కారం ధారయ జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు ఈ మహా సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోడియం వెంకటేశ్వరరావు, మిర్యాల లక్ష్మణరావు, మిర్యాల నాగరాజు, ఏ ఎస్ ఎఫ్ నాయకురాలు కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి మండలాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు జిల్లా కుకునూరు వేలేరు పాడు మండలాలలో గోదావరి వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.మారుమూల గిరిజన ప్రాంతాలైన గ్రామాలైన కట్కూరు, ఎర్రతోలు, బోళ్లపల్లి,, యడపల్లి, చిత్తంరెడ్డిపాలెం ముంపు గ్రామాల ప్రజలను కలిసి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని ఆదేశించారు .అధికారులతో సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన కలెక్టర్ అధికారులు అత్యంత అప్రమత్తతో ఉండి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు.దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస కేంద్రాన్ని పరిశీలించి బాధితులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులకు చూసిలు చేశారు.

# గ్రామ కమిటీలను సత్వరం పూర్తి చేయాలి

## కన్వీనర్ మండలంలో సుడిగాలి పర్యటన

ప్రజా భూమి, కామవరపుకోటవైఎస్ఆర్సిపి గ్రామ కమిటీలను సత్వరం పూర్తిచేయాలని చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు. కోట మండలంలో ఆయన విస్తృత పర్యటన నిర్వహించారు. కామవరపుకోట మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీ నారాయణపురం గ్రామం వైస్సార్సీపీ నాయకులు పలగాని రామ్మూర్తి ఇటీవలే ఆక్సిడెంట్ లో కాలం చేయడం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్నివిధాలుగా తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగిందిపరామర్శించిన వారిలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ముఖ్య నాయకులు ఉన్నారు.



# ప్రజాభూమి




## 22 వ తేది ఉదయం 8 గంటల నుంచి సత్య దేవుని ఉచిత వ్రతాలు నిర్వహిస్తున్న అన్నవరం దేవస్థానం

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానము, అన్నవరం, కాకినాడ జిల్లా, శ్రీ స్వామివారి కొండపైన ఈ నెల 22 తేది శ్రావణ మాసము శుక్రవారము సందర్భముగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపము నందు ఉదయం .8.గంటల నుండి ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు నిర్వహించబడును. సదరు వ్రతముల నందు పాల్గొనుటకు ఆసక్తి గల మహిళా భక్తులు కొబ్బరికాయలు ఆరటి పండ్లు. విడి పువ్వులు భక్తులు తెచ్చుకొనవలెను.సదరు విషయమును మీ యొక్క ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా భక్తులకు, గ్రామస్తులకు తెలియచేయు విధముగా విస్తృత ప్రచారము చేయవలసినదిగా కోరడమైనది.

## ఏలేశ్వరం అర్బన్ పీ.హెచ్.సి లో ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలోని అర్బన్ పిహెచ్సి లో హెల్త్ సూపర్వైజర్ ఎస్. విజయలక్ష్మి నేతృత్వంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ పి. హెచ్. సి ప్రధాని వైద్యురాలు ఎం సౌభాగ్య సరోజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రపంచ దోమల దినోత్సవం అనగా సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త మలేరియా వ్యాధిని కలుగజేసేది దోమ అని పరిశోధన చేసి కనుగొన్న తేదీని ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రకటించారు అన్నారు.దోమల వల్ల వచ్చు వ్యాధులు మలేరియా,డెంగ్యూ,ఫైలేరియా,చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వస్తాయని దోమల అభివృద్ధి చెందకుండా నివారణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత,దోమతెరలు వంటి వాటిని వాడాలని,అలాగే ఫ్రైడే ని డ్రై డే గా పాటించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బి.బి రాజేంద్రప్రసాద్,ఏ.ఎన్.ఎంలు,ఆశా వర్కర్లు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామకుమార్ కి ఘనంగా పుట్టినరోజు వేడుక

ప్రజా ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ కాకినాడ జిల్లా గైగలపాడు గ్రామంలో వారి స్వగ్రామం యందు కాకినాడ జిల్లా ఏడు నియోజకవర్గాల భారతి జనతా పార్టీ శ్రేణులు కలిసి వారిచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు ఏలేశ్వరం రూరల్ ఏలేశ్వరం మండల, రౌతులపూడి మండల అధ్యక్షులు ఏడు నియోజకవర్గాల భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు ఊట వీరబాబు ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైలా అయ్యప్ప రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను రౌతులపూడి మండల పూర్వ అధ్యక్షులు వూట శ్రీను, ఏలేశ్వరం మండల వైస్ ప్రెసిడెంట్ పతివాడ వెంకటేశ్వరరావు ఏలేశ్వరం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు మరియు ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల్లో బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్

ప్రజాభూమి వి.ఆర్.పురం



మండలంలో బారీ వర్షాలు, కనీవినీ ఎరుగని రీతిలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి, వ్యవసాయ పనులు లేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, గోదావరి వరదల కారణంగా జలతిభందంలో చిక్కుకున్న గ్రామాల్లోని చిన్నమాటపల్లి గ్రామపంచాయతీలోనీ జిసిసి ఆధ్వర్యంలో గుండుగూడెం, చింత రేవుపల్లి, ప్రతిపాక, తుష్టివారిగూడెం గ్రామాల్లో ఫ్రీ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ పిట్ట రామారావు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షుడు కోటం జయరాజు, ఉయిక రవి, కోబిట్ల బాలరాజు, కోట్ల సత్యనారాయణ, వి.ఆర్.వో వినోద్, వి.ఆర్.ఏ, ప్రసాద్, విద్య కమిటీ చైర్మన్ కోట్ల. సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం పై ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం పై ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా అనపిలస్ ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుంది అని సార్ రోనల్డ్ రస్ గుర్తిచిన రోజును ప్రపంచ దోమల దినోత్సవంగా పాటిస్తున్నారని అన్నారు. అయితే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారణ కై ఉమ్మడి భాగస్వాముతో ఉద్యమిద్దాం వారం పై భాడిన నీటి నిల్వలను తొలగించాలనీ, దోమ తెరలు వాడుదాం మన ఇళ్లలో దోమల మందు పిచ్చకారి చేయిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం ప్రతి ఒక్కరు పట్టించలనీ అన్నారు. అలాగే గోదావరి ఎఫెక్ట్ రోడ్ బ్లాక్ అయన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టటం జరుగుతుందనీ, పెద్దమత్తపల్లి సబ్ సెంటర్ లో ఒక మెడికల్ ఆఫీసర్నీ నియమించటం జరిగిందనీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, ఏ ఎన్ ఎం లక్ష్మి, పార్వతి లు, ఎం ఎల్ హెచ్ పి మంగ, హెచ్ ఏ లు శ్రీనివాస్, రత్తయ్య, సతీష్ సత్యనారాయణ, ఆశలు పాల్గొన్నారు.

## వేదాంత ఆయిల్ కంపెనీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాఎస్ యానం గ్రామంలో వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తందని అ గ్రామస్తులు బుధవారం ప్లాంట్ ను బంద్ చేసి ధర్నా నిర్వహించారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా చేస్తున్న అలసత్వానికి నిరసనగా కార్మికులను ప్లాంట్లకు వెళ్ళనీయకుండా అడ్డుకొని తెల్లవారిజము నాలుగు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు గతంలో అనేక సందర్భాలలో అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలకు వేదాంత అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు హామీలు అమలు చేయకుండా వాటిని తుంగలో తొక్కి గ్రామస్తులను వేదాంత యాజమాన్యం మోసగిస్తందని ఆరోపించారు గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని దీనివలన గ్రామంలో ఉపాధి లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వేదాంత అధికారులు గ్రామస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చల జరపాలని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్లాంట్ పరిపాలన అధికారి సోమన్ దేవ్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు వద్దకు వచ్చి అమలాపురం ఆర్డీవో మాధవి మరియు శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తో చరవాణి లో మాట్లాడారు ఈనెల 28వ తేదీన వేదాంత ఉన్నత స్థాయి అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చలు జరిపి ఎస్ యానం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో అయితా బత్తుల రాజశేఖర్ రేవు తిరుపతిరావు దంగేటి చిట్టిబాబు పులి శెట్టి దొరబాబు లంకే భీమరాజు పలచోళ్ళ పద్మనాభం కాంగ్రేగుల ఏడుకొండలు ఉండ్రు సామ్యూల్ రేపు రాజేష్ ఉడుము కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల సహకార సంఘాలకు నూతన జవసత్వాలు

### చైర్మెన్ పెదపూడి విజయకుమార్

ప్రజాభూమి అమలాపురం



షెడ్యూల్డ్ కులాల సహకార సంఘాలకు నూతన జనసత్వాలు తీసుకుని వచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు స్వీకరించారు అనంతరం అంబాజీపేట గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తదుపరి పంచాయతీరాజ్ అతిథి గృహం నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీ కరించారు గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని నూతన జవసత్వాలను తీసుకొ చ్చే దిశగా కూటమి ప్రభు త్వం దళితుల డిమాండ్కు అనుగుణంగా కార్పొరేషన్ ద్వారా తొలి విడతలోనే రూ 340 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు తద్వారా లాభదాయకమైన వ్యాపార వేత్తగా ఎదిగేందుకు సెంటర్ ను ఏర్పాటు చేసి అన్ని విధాలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారికి రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ విభాగం ద్వారా స్థానికంగా సిరిపల్లిలో 30 మంది మహి ళలకు స్వయం ఉపాధిని కల్పించే దిశగా టైలరింగ్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 330 మందికి టైలరింగ్ లో శిక్షణ మరియు17 ట్రేడులలో 2వేల మందికి మూడు కోట్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు ఎస్సీల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా వారిపై జరుగుతున్న దాడుల పట్ల వెంటనే స్పందిస్తూ బలమైన ప్రతిస్పందన కల్పించి ప్రభుత్వం నిబద్ధతను చాటుకుంటుంద న్నారు యువతకు శిక్షణ ద్వారా అర్హత సర్టిఫికెట్లు పొంది రాయితీలతో కూడిన యూనిట్ల స్థాపనకు ముందుకు రావా లన్నారు ఎస్సీల కు ఆర్థిక సపోర్టును అందించి బలమైన పునాదిని వేసేందుకు వ్యాపార పరిజ్ఞానాన్ని అందిస్తున్నా మన్నారు. ఈ యొక్క అవ కాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక కుమార్ , మద్దా మని కొల్లా బత్తుల అప్పా రావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరు లుపాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉన్నామని తాసిల్దార్ వెల్లడి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పెరుగుతున్న వరద ఉధృతి మరింత ప్రమాదకరంగా మారనుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తాసిల్దార్ సరస్వతి అన్నారు. వరదల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నామని, పెరుగుతున్న వరద ఉధృతి వల్ల పలు చోట్ల వరద నీరు రోడ్లపైకి చేరుకొని ప్రవర్తిస్తుందని, ఆయా ప్రదేశాల వద్ద మరపడవలను ఏర్పాటు చేశామని తెలిపారు. గుట్టల పైన పునరావాసం ఏర్పరచుకున్న పోచవరం ఏరియాలోని, జీడిపప్పు ఏరియాలోని, శ్రీ రామగిరి ప్రాంతంలోని, చిన్నమట్టపల్లి, పెదమట్టపల్లి ప్రాంతాల్లో, వడ్డీగూడెం గ్రామంలోను తదితర గ్రామాల్లో వరద బాధితులకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. సహాయక చర్యల కోసం రెండు లాంచీలను ఇంకా కొన్ని మరపడవలను, పునరావాస కేంద్రాల వద్ద జంగిల్ క్లియరెన్స్ చేసి, బ్లీచింగ్ చల్లి సిద్ధం చేశామని, నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. అలాగే చింతరేవుపల్లి, రామవరం గ్రామాలలోని కొందరు గర్భిణీలు, రోగులను నాటు పడవల పై కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని, వడ్డీగూడెం గ్రామం వద్ద మైక్ ద్వారా వరద హెచ్చరికలను జారీచేసి, బాధితులు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని చెప్పామని అన్నారు.





## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతీ,యువకులకు మూడు నెలల పాటు ఉచితంగా బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ బుధవారం తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శివప్రసాద్ 9676706976 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం తనిఖీ

### -ఎంపీడీవో చంద్రరావు

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలంలో శ్రీ శక్తి భవన్ నందు బిసి కార్పొరేషన్ వారిచే నిర్వహించబడుచున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్రి చంద్ర రావు బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా శిక్షణ పొందుచున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కుట్టు మిషన్లు సరిగా పనిచేయకపోవడం వలన రిపేరు చేయించవలసిందిగా శిక్షణ పొందుతున్న మహిళలు కోరారు. కుట్టుమెషిన్ ఆయిల్ మరియు అదనపు సూదులు సరఫరా చేయించవలసినదిగాను, మరియు తగినంత మెటీరియల్, కత్తెరలు సరఫరా చేయించగలసినదిగా మహిళలు కోరియున్నారు. మరియు గత రెండు నెలల నుండి శిక్షణ యిస్తున్న ట్రైనర్స్ కు చెల్లించవలసిన వేతనములను ఇప్పించాలని కోరారు. సదరు



విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు వారి సమస్యలను ఉన్నత అధికారులకు తెలియపరచి తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సన్యాసిరావు, అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు.

## చించినాడ బ్రిడ్జి పై మరో మూడు రోజులు రాకపోకలు బంద్ కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాచించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మత్తు పనుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు బేరింగ్ రీప్లేస్మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఈనెల 21వ తేదీ 22వ తేదీ 23 వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10:00 నుండి రాత్రి 08:00 వరకు వాహనాల రాకపోకలు నిలిపి వేయ నున్నట్టు కలెక్టర్ తెలిపారు. కావున చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్యటించే వాహనదారులుఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ప్రత్యాంమ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థా నాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## అమలాపురంలో రాజీవ్ గాంధీ జయంతి

ప్రజాభూమి అమలాపురం



భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి ని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో బుధవారము ఘనంగా జరిపారు. నల్ల వంతెన వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని దేశంలో పేదరిక నిర్మూలన కోసం విశేషమైన కృషి చేశారని వక్తలు ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలోఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్రపట్టణ ఉపాధ్యా ంయక్షులు పేరి శర్మరూరల్ మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ మెహబూబా షకీలా జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కా బాబు , సుగ్గు ప్రసాద్ ఈతకోట సోమరాజు పట్టణ కార్యదర్శిమొల్లేటి వెంకటేశ్వరరావు అయితా బత్తుల కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## 26న ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశం కొరకు మూడవ విడత దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట



ప్రభుత్వ ఐటిఐ జగ్గంపేటలో 2025-26 విద్యా సంవత్సరం గాను మిగిలిన సీట్ల భర్తీకి మూడవ విడత ప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.ఆర్.ఆర్. కృష్ణన్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎల్.ఆర్.ఆర్. కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ జగ్గంపేట నందు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ మరియు సివిల్ ట్రేడ్స్ కలవన్నారు.కావున అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారము తేది. 26-08-2025 సాయంత్రం 5.00 లోపు %ట్ఐ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆ యొక్క ప్రింట్ కాఫీతో పాటు,ఒరిజినల్ సర్టిఫికెట్స్, టికెట్స్ యొక్క నకలు,పాస్ పోర్ట్ సైజు ఫోటో తో జగ్గంపేట ప్రభుత్వ ఐ.టి.ఐ లో వెరిఫికేషన్చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించని యెడల ఆయొక్క దరఖాస్తు చెల్లుబాటుకాదన్నారు.పూర్తి వివరాలకు 9440262266, 8142345444, సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా ఆన్లైన్లో వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా కౌన్సిలింగ్కు హాజరుకావాలని సూచించారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని సత్కరించిన జగ్గంపేట టిడిపి మహిళా కమిటీ



ప్రజాభూమి జగ్గంపేట

స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట టౌన్ టిడిపి మహిళా కమిటీ అధ్యక్షురాలు గెద్దాడ సత్యవేణి ఆధ్వర్యంలో మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జీను మణి బాబు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వంగా కలిశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మహిళలకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు హామీలు నెరవేర్చి మహిళలను ఎంతో ఆనందపరిచారని ఈ సందర్భంగా వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో వేమగిరి అప్పయ్యమ్మ, బి సత్యవతి, బేబీ రాణి, పరిమళ, సత్య, వీరలక్ష్మి, సంధ్య, శైలు తదితర మహిళలు పాల్గొన్నారు

# బార్ లైసెన్స్ దారులు ఆరు సులభ పద్ధతిలో రుసుము చెల్లించాలి

## అనంతపురం ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రొహిబిషన్ పరిధిలోగల బార్ల లైసెన్సుదారులు ఆరు సులభ వాయిదాలలో రుసుమును చెల్లించాలని అనంతపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో నూతన బార్లకు సంబంధించిన విషయాలను పాత బార్ల లైసెన్స్ దారులకు,ఏ ఫోర్ షాప్ లైసెన్స్ దారులకు,కొత్తగా బార్లకు వేయదలచిన అభిలాష పరులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ల లైసెన్స్ కొరకు పలు విషయాలను, వాటికి సంబంధించిన రుసుము వివరాలను తెలియజేశారు. ఇంతకు మునుపు బ్రీడింగ్ పద్ధతిలో ఉండేదని,కానీ నేడు ప్రభుత్వ ఆదేశాల మేరకు లాటరీ పద్ధతిలో రావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అదనంగా మూడు గంటలు అనగా 10 గంటల నుండి 12 గంటల వరకు అధిక సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇంతకు మునుపు ఏ ఈ ఆర్ టి ఎప్పటికప్పుడు చెల్లించే వారిని ప్రస్తుతం రెండు నెలల వరకు వెసులుబాటు వచ్చిందని తెలిపారు.ప్రస్తుతం రెస్టారెంట్ ఉండవలసిన అవసరము లేదు అని,ప్రతి వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వే స ం కో వ చ ్ ్చ న ని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ ధర్మవరమునకు సంబంధించి మూడు బార్లకు మున్సిపాలిటీకి మూడు కిలో మీటర్ల లోపు పెట్టుకొని అవకాశం రావడం జరిగిందని తెలిపారు.ప్రతి బార్ అప్లికేషన్ కు రూ .5,10,000 ,ఒక సంవత్సరముకు గాను 55 లక్షలు గా ఫీజు చెల్లించాలని తెలిపారు.ఈనెల 26వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ నరసింహులు, ధర్మవరం సిఐ చంద్రమణి పాల్గొన్నారు.

# ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఘనంగా ప్రారంభం

## మోడీ, సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా క్రికెట్ సీజన్-2 టోర్నమెంట్ -హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 నేడు ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్,ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన అనంతరం,డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి (జి ఏ యన్ ఐ )– (యక్స్ ఐ )జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది.ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ,మంత్రి సత్యకుమార్ యాదవ్ లా జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణం. యువతలో క్రీడాస్ఫూర్తి,ఆరోగ్య చైతన్యం మరియు టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అని తెలిపారు. టోర్నమెంట్ సీజన్–2లో మరిన్ని ఉత్కంఠభరితమైన పోరులు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు,రూరల్ మండల అధ్యక్షులు చంద్ర,బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్,ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు,కోచ్ రాజశేఖర్, కోచ్ పృథ్వి,కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు,బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్,చిన్న లింగమయ్య, అంజి,కృష్ణాపురం జమీర్,సోమ్లా నాయక్,మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా నీటితో చెరువులను నింపుతాం

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలో వెళ్తున్న అందరినీవా కాలువ ద్వారా మండలంలోని పలు చెరువులు, కుంటలను నింపేందుకు బుధవారం హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో కలిసి కూటమి నాయకులు రమేష్ బాబు, ప్రభాకర్, తుమ్మల మనోహర్, సోమలప్రకాష్ పనులకు శ్రీకారం చుడుతూ భూమి పూజ చేశారు. టిడిపి ధర్మవరం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గత నెలలో డిఈ ప్రసాద్ రావు, ఏఈ షబానా తో కలిసి సానేవారిపల్లి పంచాయతీ లోగల ఎం.కొట్టాల వద్ద హంద్రీనీవా టన్నేల్ వద్ద పరిశీలించారు. ఆయన చొరవతో అక్కడ డిస్ట్రిబ్యూటరీ గేటు ఏర్పాటు చేసి తద్వారా పిల్ల కాలువతో ముదిగుబ్బ చెరువు, వడ్డెన్నకుంట, గుంజేపల్లి చెరువు, జిల్లేడుబండ వాగు, వలిమిచెర్లోపల్లి, సంకేపల్లి, బీడీ మర్రి చెరువులను నింపేందుకు ప్రణాళిక చేశారు. అందులో భాగంగా పనులను నేడు ప్రారంభించినట్లు మైనర్ ఇరిగేషన్ ఏఈ గురు ప్రసాద్ తెలిపారు. ఈ కాలువ పూర్తి అయితే కృష్ణా జలాలతో తమ చెరువులు నిండలు ఉన్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా నాయుడు, కొలసాని చంద్ర, వినోద్, వేలూరు సూరి, నల్లాని వెంకట నారాయణ చౌదరి, మల్లెల నారాయణస్వామి, తుమ్మల సురేంద్ర, మలకవేమల మల్లికార్జున, కిరణ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# బలవంతపు భూ సేకరణ ఆపండి..అక్రమ అరెస్టులను ఖండించండి ఏపీ రైతు సంఘం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

బలవంతపు భూ సేకరణను వెంటనే ఆపాలని,అక్రమ అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం తెలిపారు.ఈ సందర్భంగావారు సిపిఎం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహిస్తూ ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న,ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ హెచ్ భాష మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసోల్ కార్పొరేట్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంత భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కరేడు గ్రామ రైతులు ప్రజలకు సంఘీభావంగా ఏపీ రైతు సంఘం నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు వారిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు.అదే విధంగా రైతుల సమ్మతి లేకుండా కార్పొరేట్ కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేపట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లాలో సోలార్ ఏపీఐఐసీ కోసం సుమారు 60000 ఎకరాలతో పాటు ఎన్ పి కుంట, హిందూపురం, మడకశిర,రోద్దము తదితర ప్రాంతాలలో బలవంత భూసేకరణ చేశారని దీనిని వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఆ విధంగా ఆపకపోతే ఏపీ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ,అయుబ్ ఖాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# దోమల నిర్మూలనకు ఉద్యమిద్దాం

## -మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న




ప్రజాభూమి, హిందూపురం టౌన్

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ కోసం ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమిద్దామంటూ మలేరియా సభ్యులు అధికారి శివన్న పిలుపునిచ్చారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు సంయుక్తంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల నివారణకు దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఆడ ఎలా ఫిలిస్ దోమ కుట్టడం వలన మానవులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని విషయాన్ని సర్ రోనాల్డ్ రాస్ని అనే శాస్త్రవేత్త 1897 ఆగస్టు 20న గుర్తించడం జరిగిందన్నారు. దీంతో ప్రతియేటా ఆగస్టు 20వ తేదీ ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ చేపట్టామన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకారంతో 2030 లోపు మలేరియా నిర్మూలనకు ప్రపంచ దేశాలు ప్రణాళికలు అమలు చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా ప్రజలు సైతం కలిసి వచ్చి దోమల నిర్మూలన సమాజ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది రాఘవేంద్ర నాయుడు, పిడిఎస్ ప్రసాద్, గోవిందరాజులు, ముస్తఫా, శీను, సురేష్, సాయి ప్రసాద్, శేషు, నాగరాజు, జగదీష్, తిమ్మక్క, ఎర్రమ్మ, సౌభాగ్య, జయశీల, విజయ కుమారి తో పాటు ఆశా,ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణ పై భాగస్వామ్యంతో ఉద్యమించాలి

## ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ప్రజలందరూ ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ పురవీధులలో ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ,ఈ ర్యాలీ ప్రజల అవగాహన కొరకు కల్పించడం జరిగిందని వారు మాట్లాడుతూ, అనాఫిలస్ అనే ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుంది అని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన రోజును వరల్డ్ మస్కుటో డేగ పాటించడం జరుగుతున్నదని తెలిపారు.వారం పైబడిన నీటి నిల్వలు తొలగించాలని దోమల పెరుగుదలను నివారించాలని తెలిపారు. దోమతెరలు ఉపయోగించాలని, ఇండ్లలో దోమల మందు పిచికారి చేయించాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించాలని వారు తెలిపారు. జాగ్రత్తలు వహించడంతోనే దోమల నుండి మనము కాపాడుకుంటామని తెలిపారు.దోమల వలన మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. అనంతరం వైద్యులకు,ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలు ప్రతిరోజు దోమల వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలకపాత్ర వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు హరి శ్రీనివాసులు సురేష్ నాయక్,సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ జయరాం నాయక్, ఏవో ఉదయభాస్కర్,ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో ఉన్న డివిజనల్ సహకార అధికారి ఆధ్వర్యంలో బుధవారం అధికారులు, సిబ్బంది సమాచారం హక్కు చట్టం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఆర్ కృష్ణా నాయక్ పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లోని బ్రహ్మాస్త్రం లాంటిదన్నారు. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని రహస్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. పి ఐ ఓ రాగ సుధా మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించుటకు సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిటెంటెంట్ మహేష్ కుమార్, శ్రీరాములు, పద్మ, అనుపమ, చెన్నకేశవులు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, సీనియర్ ఇన్స్ పెక్టర్ అమర్నాథ్, సహకార సంఘాల సీఈఓ లు రామకృష్ణారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం

## -సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయండి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉపకారాగారాల్లో ఉంటున్న ముద్దాయిలకు అర్హత ఉంటే ఖచ్చితంగా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ముద్దాయిలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేశారు అన్న విషయాలపై ఆరా తీశారు. ములాఖాత్ లకు సమయం ఇస్తున్నారా, తరచూ న్యాయవాదులు, బంధువులతో మాట్లాడే అవకాశం ఉంటుందా లేదా, భోజన సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని ముద్దాయిలు దరఖాస్తు చేసుకుంటే 48 గంటల్లోపు ఉచిత న్యాయ సహాయం కింద న్యాయవాదులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ముద్దాయిలు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా వారందరికీ అర్హతను బట్టి న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉపకారాగారంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫిర్యాదు చేయాలన్నారు. ఉపకారాగార అధికారులు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తున్నా, సక్రమంగా సౌకర్యాలు కల్పించకపోయినా, వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం చేసినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం ఆయన జైలు గదులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమన్న, న్యాయవాది నవేరా, లోక్ ఆదాలత్ సిబ్బంది హేమావతి, పారా లీగల్ వాలంటీర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరియంటల్ పాఠశాలకు శుద్ధ జల ప్లాంట్ వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మునిసిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు బుధవారం స్థానిక ఐడిబిఐ బ్యాంకు ఆధ్వర్యంలో శుద్ధ జల ప్లాంట్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సి.ఎస్.ఆర్. నిధులలో భాగంగా 350 మంది విద్యార్థులకు పరిశుద్ధమైన రక్షిత మంచినీటిని అందించాలన్న ఉద్దేశంతో 300 లీటర్ల సామర్థ్యం ప్లాంటును, ఫర్నిచర్ ను పాఠశాలకు అందించినట్లు తెలిపారు. పాఠశాలకు నీటి ప్లాంటును, ఫర్నిచర్ ను వితరణగా అందించడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, ఐడిబిఐ బ్యాంక్ అనంతపురం జిల్లా ఇన్చార్జ్ రాజేష్ కుమార్, హిందూపురం బ్రాంచ్ ఇంచార్జ్ బి.మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సీనియర్ ఉపాధ్యాయులు సిద్ధగిరి శ్రీనివాస్, రామాంజనేయులు, నాగప్ప, బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఎటికేలకు డిగ్రీ అడ్మిషన్ల కు నోటిఫికేషన్

## -పది రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనున్న ప్రభుత్వం

## -అడ్మిషన్ లను ప్రారంభించిన కళాశాలలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని డిగ్రీ అడ్మిషన్లు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ముచ్చటగా మూడు మాసాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదలై 3 మాసాల నుండి వేలాది మంది విద్యార్థులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీలో అడ్మిషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఎటికేలకు ప్రభుత్వం బుధవారం నుండి విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం ఆన్ లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసింది. డిగ్రీ కి సంబంధించి కేవలం పది రోజుల్లో ప్రక్రియను పూర్తి చేసే విధంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చర్యలు చేపట్టింది. ఈ విషయంపై బుధవారం ఎన్.ఎస్.పి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి 2025 –26 విద్యా సంవత్సరానికి బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ నుంచి 28 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 31వ తేదీన సీట్ల కేటాయింపు వివరాలు తెలుస్తాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నుండి తరగతులను ప్రారంభించడం జరుగుతుందని ఆమె చెప్పారు.

# గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పంటల సాగుకు రైతులను సమాయత్తం చేయడంలో భాగంగా బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండలం పరిధిలోని బాలంపల్లి, చలివెందల గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య తో పాటు వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ శాస్త్రవేత్త భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఎండు తెగుళు , కత్తెర పురుగు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా కలుపు నివారణ గురించి రైతులకు సూచించారు. ప్రధాన శాస్త్రవేత్త ఆచారి మాట్లాడుతూ, భూసార పరీక్ష ఫలితాల అనుగుణంగా ఎరువుల వాడకం గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది సురేష్, గౌతమి, రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం,21,ఆగస్ట్ 2025


# రాజీవ్ గాంధీ 81వ పుట్టిన రోజు వేడుకలు

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



భారతరత్న, భారత మాజీ ప్రధాని, ఏఐసిసి మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, కారణ జన్ముడు, యుగ పురుషుడు అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. బుధవారం వేంపల్లిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలపాటు భారత ప్రధాన మంత్రిగా, ఆరు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా అటు దేశానికి, ఇటు పార్టీకి రాజీవ్ గాంధీ ఎనలేని సేవ చేశారని అన్నారు. ఓటు కనిష్ట వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి ఎక్కువ మంది యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం చేసిన యువత పక్షపాతి రాజీవ్ గాంధీ అని అన్నారు. స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు కృషిచేసిన మహిళ పక్షపాతి, 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన అసలు సిసలైన గాంధీయవాది స్వర్గీయ రాజీవ్ గాంధీ అని తెలిపారు. దేశంలో ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి శ్రీకారం చుట్టారు. నేడు ప్రతి ఇంట్లో టీవీ, ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోను ఉన్నాయంటే దీనికి కారకుడు రాజీవ్ గాంధీ. ఆయన జీవించింది కేవలం 47 సంవత్సరాల పాటే, ఎన్నాళ్ళు జీవించామని కాదు. జీవించిన కాలంలో ఏమి చేశాము అనేది ముఖ్యం. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, మార్గదర్శకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న , నాగరాజు, ఐచర్ రమణ, వినయ్, సాయి, రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి, ఆ పార్టీ నాయకులు కృష్ణ, సాధక్ వల్లి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ నియామకం తక్షణం జరగాలి

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021లో రెడ్డి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ను (జీవో నెం. G.O. MS No6)ఏర్పాటు చేసిందని,ఈ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశ్యం పేద రెడ్డి కుటుంబాల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి సహకరించడం అని రాష్ట్రంలో రెడ్డి సమాజం 10% పైగా జనాభా కలిగి ఉంది. అంటే దాదాపు 45 నుండి 50 లక్షల మంది ఈ వర్గానికి చెందినవారు. రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, పేదరికం మరియు అవకాశాల లోపం కారణంగా అనేక కుటుంబాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నా యి.అయితే, కార్పొరేషన్ ఏర్పడి చాలా కాలమైనా చైర్మన్ నియామకం జరగకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య లోన్లు ఆలస్యమవుతున్నాయి.స్వయం ఉపాధి, రుణ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదు.పాడి పరిశ్రమ రైతులు ఆర్థిక సాయం, లోన్లు, పశువుల సంరక్షణ పథకాలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నా రు.వ్యవసాయ రంగంలోని రెడ్డి రైతులు సబ్సిడీలు, ఆధునిక పరికరాలు పొందడంలో వెనుకబడి ఉన్నా రు.వ్యవసాయ రంగంలో రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులపై సబ్సిడీలు,ఆధునిక యంత్రాలపై (ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, హార్వెస్టర్లు) రాయితీలు పంటల భీమా సదుపాయం,ఉత్పత్తికి యం ఎస్ పి హామీ, మార్కెటింగ్ సపోర్ట్ & కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు అందుబాటులోకి తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో రెడ్డి సమాజానికి ప్రత్యేకంగా సమగ్ర అభివృద్ధి పథకాలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి వెంటనే రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ నియామకం చేయాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్ సి డి ఎస్ )తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నామన్నారు.

## చెరువులకు నీటిని పంపిణీ చేసేందుకు పరిశీలన

ప్రజా భూమి ముద్దనూరు

గండికోట ప్రాజెక్ట్ నుండి గాలేరు నగిరి కాలువల ద్వారా వెళ్లే నీటిని మండలంలోని కొన్ని చెరువులకు కొంతమేర నీటిని సరఫరా చేసేందుకు బుధవారం నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఈ ఉమామహేశ్వరరెడ్డి, ఏ ఈ సుదర్శన్ పరిశీలించారు. ముద్దనూరు మండలంలోని శెట్టివారిపల్లెలో మొదలయ్యే ఈ కాలువ కమ్మవారి పల్లి, బొందల కుంట, బదుగు వారి పల్లి చిన్నదుద్యాల వేరుపుచెర్ల ఉప్పలూరు మీదుగా ఈ కాలువ వెళ్తుంది. అయితే ఈ మధ్యలో ఉన్న గ్రామాలలో కొన్ని చెరువులకు నీటిని నింపితే మండలంలోని కొంతమేర భూములకు ప్రజలకు రైతులు సాగు తాగునీరు పుష్కలంగా ఉంటుందని తదితర గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని కోరగా, వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరినట్లు తెలిపారు. అందులో భాగంగా అధికారులు ఆ గ్రామాలకు సంబంధించిన చెరువులను పరిశీలించి కొన్నిటికి ఎత్తిపోతల ద్వారా, మరికొన్నింటికి వాగుల ద్వారా పంపించేందుకు అవకాశాలు ఉన్నాయని వెంటనే దానిని అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.



## ప్రపంచ శాంతి ర్యాలీ ని విజయవంతం చేయండి

### - మానవత స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్. యోగేశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వేంపల్లి లో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగేశ్వర బాబు లు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక చైతన్య హైస్కూల్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఈ శాంతి ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి కోసమే ఈ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు వారు శాంతి ర్యాలీ నిర్వహించుటకు అనుమతులు ఇవ్వవలసిందిగా సీఐ. నరసింహులు ను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు కలిసి విన్నవించారు. సీఐ ని కలిసిన వారిలో రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ, ఈసీ ఎమర్జెన్సీ బత్తల చలపతి, మానవత కన్వీనర్ బొజ్జ రంగారెడ్డి, గురుప్రసాద్, డాక్టర్ రాజారావు లు ఉన్నారు.

## శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి దాతలు సహకరించండి

### - రామాలయం గుడి నిర్మాణ కమిటీ సభ్యులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె లోని రాజీవ్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న నూతన శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభాకుల వెంకటసుబ్బయ్య, పేటేటి పెద్ద నారాయణ, జి. గంగిశెట్టి లు తెలిపారు. ఈ గుడి నిర్మాణం పూర్తి అయితే ఆలయంలో పలువురు వివాహాలు, శుభకార్యాలు, వ్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అనేక సేవలు ఆలయంలో ఉచితంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గుడి నిర్మాణానికి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రూ.2 లక్షలు, జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి గ్రానైట్ బండలను, ముసల్ రెడ్డి గారి పల్లె కు చెందిన తిరుపతి రెడ్డి రూ.80,000, రజనీకాంత్ రెడ్డి (సూరి) రూ.25000, సింగారెడ్డి జయచంద్రారెడ్డి రూ.15,000, కుప్పాలపల్లె సోమశేఖర్ రెడ్డి రూ.10,000, సింగారెడ్డి జయరామి రెడ్డి రూ.5,000, షబ్బీర్ రూ. 5,000, చక్రపాణిరెడ్డి రూ. 7,000, బిఎస్ రమణారెడ్డి రూ. 5,000, ఆలయంలో నవగ్రహల నిర్మాణం కోసం సంతోష్ హొటల్ యజమాని వెంకటసుబ్బయ్య తదితర దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించారని కమిటీ సభ్యులు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే ఆలయ నిర్మాణం పనులు శరవేగంగా నిర్వహించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దానం పెద్దది - చిన్నది అనే తేడా లేకుండా భక్తి, భావంతో దాతలు తమకు తోచినంత సహాయ సహకారాలు అందిస్తే గుడి నిర్మాణం పనులు పూర్తయ్యి, రామనామం జపించే ఈ పవిత్ర ఆలయం భక్తులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, చక్రాయపేట



ఈ నెల 22 వ తేదీన కేంద్ర మాజీ మంత్రి, పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు ను పురస్కరించుకుని బుధవారం జనసేన పార్టీ నాయకులు, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ తో కలిసి జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ చక్రాయ పేట మండలం లోని శ్రీ గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు మెగాస్టార్ చిరంజీవి అటు సినీ పరిశ్రమలో ఇటు రాజకీయంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రాంచరణ్, కోడలు ఉపాసన, మనుమరాలు పేర్లతో కూడా జనకులం గోత్రం తో అర్చన చేయించామని చెప్పారు.ఇందులో ఆలయ అర్చకులు పూజ అనంతరం తీర్థ ప్రసాదాలను అంద జేశారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సభ్యులు నాగరాజు, రామ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండ అభయాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులనుండి కదిరి వెళ్లే రోడ్డు మార్గాన నూతనంగా వెలిసిన శ్రీ కొండ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొండ అభయాంజనేయ స్వామిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన శ్రావణమాసం మంగళవారం ఇక్కడ కొండ అభయాంజనేయ స్వామి దర్శనం ఇవ్వడం శుభపరిణామం అన్నా రు. ఇక్కడ శ్రీ కొండ అభయాంజనేయ స్వామి వెలవడం వలన చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు . ప్రజలు, భక్తుల కోరిక మేరకు ఇక్కడ ఆలయ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీరంవిద్యాసంస్థ ల అధినేత సుబ్బారెడ్డి ,రాష్ట్ర సంస్కృతి కార్యక్ర మాల కన్వీనర్ భాను ప్రకాష్, బిజెపి జిల్లా ప్రధాన గాలి హరిప్రసాద్, పులివెందుల హిందూ జేఏసీ కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి ,బిజెపి నాయకులు నవీన్ కుమార్, వాజ్పేయి బిజెపి నాయకులు హిందూ సంఘాల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం పై అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్,టు ఆధ్వర్యంలో జాతీయ శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు.మేధావి మానవతా వాది డాక్టర్ నరేంద్ర దబోల్కర్ ని కొందరు ప్రగతి నిరోధక శక్తులు ఆగస్టు 20, 2013 వ సంవత్సరంలో హత మార్చిన ఆ రోజున జాతీయ శాస్త్రీయ దృక్పథ దినంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు పి.సనాపుల్ల మాట్లాడు తూ మూఢవిశ్వాసాల వ్యాప్తిని అరికట్టాలి,ఈ దేశం మన అందరి దేశం,శాస్త్రీయంగా ఆలోచించి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి పరిష్కారం కనుగొనాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథం కలిగి, భిన్న సంస్కృతి సాంప్రదాయాల మధ్య పరస్పర సోదర భావం కలిగి జీవించాలని, మౌలిక రంగాలైన వ్యవసాయం,పరిశ్రమలు,కీలక రంగాలు అయిన శక్తి,బొగ్గు,ఆయిల్, గ్యాస్, ఆహా రము,నీరు, ఆరోగ్య రంగాలలో సామాన్య ప్రజల ప్రయోజనార్ధం పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకుంటూ వ్యూహాత్మకంగా నిర్మించాలని, యువత శాస్త్ర సాంకేతిక పరిశోధన రంగాల వైపు మరలాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డా.సి బాల నారాయణ,యునాస్,ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ శ్రీనివాసులు రెడ్డి,డా.ఎస్.సుగుణ, ప్రవళిక, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో బీటెక్ రవి భేటీ

ప్రజాభూమి, పులివెందుల



విజయవాడలో రాష్ట్ర గనులు, భూగర్బవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) భేటీ అయ్యారు . ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర పులివెందుల నియోజకవర్గం లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా ను అని హామీ ఇచ్చారు.

## ఒంటిమిట్టలో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



ప్రజా భూమి ఒంటిమిట్ట:

నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఒంటిమిట్ట జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడింది.డాక్టర్ భావన మాట్లాడుతూ, జూలై 12న నిర్వహించాల్సిన కార్యక్రమం జడ్పిటిసి ఉప ఎన్నికల కారణంగా వాయిదా పడిందని, ఇప్పుడు మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నివారణ మందులు సకాలంలో వాడితే ఆరోగ్యపరమైన అనేక ప్రయోజనాలు ఉన్నాయని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణజ్యోతి, ఎంపీ రవీంద్ర, ఎన్. నవీన్ కుమార్, ఆర్బిఎస్కే రామ్మూర్తి నాయక్, సునీల్, లక్ష్మీ నరసమ్మ, భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు


ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. ఆగస్టు 23న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో ఈ ఉత్సవాలుప వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ ఇందులో భాగంగా ఆగస్టు 24వ తేదీ ఉదయం చతుష్టానార్చన, పవిత్ర ప్రతిష్ట, సాయంత్రం పవిత్రహోమం, నివేదన, శాత్తుమొర జరుగనున్నాయి. ఆగస్టు 25న ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26న ఉదయం మహా పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, కుంభప్రోక్షన, సాయంత్రం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్ల ఊరేగింపు నిర్వహించనున్నారు.

## గీతా మందిరంలో కొనసాగుతున్న భాగవత సప్తహం ప్రవచనం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస సమీపంలో ఉన్న గీతా మందిరంలో బుధవారం 2 వ రోజు ప్రవచనం భాగవత సప్తాహంప్రవచనం పద్ధతిలో 7 ప్రధాన ఘట్టంలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయింత్రం 5 గం నుండి 6 .30 వరకు సాగనున్నది బుధవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి.రాఘవరెడ్డి వృత్తాంతం పై వ్యాఖ్యానం చేసారు .ఈ కార్యక్రమం ఈ నెల 25 సోమవారం వరకు కొన సాగనున్నదని శ్రీమద్ భగవత్ గీతా ధర్మ ప్రచార సమితి వారు తెలిపారు.ఈ అవకా శాన్ని భాగవతపండితులు,తదితరులు సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు.

## క్రైస్తవులపై,చర్చి ల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలి

### దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల

క్రైస్తవులపై , చర్చిలమీద జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవులకు మద్దతుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా లో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ధర్నాను బుధవారం నిర్వహించారు. ఈ ధర్నాకుఅనేక రాష్ట్రాల నుంచి క్రిస్టియన్ పాస్టర్లు,నాయకులు,దళిత క్రైస్తవులు పాల్గొని ఈ సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా ప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను క్రైస్తవుల ఆస్తులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. క్రైస్తవులకు రక్షణ కొరకు ప్రత్యేకమైన చట్టాలు తేవాలని భారత ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. క్రైస్తవులు గ్రామాలకు వెళ్తుంటే వారిని గ్రామస్తులు అడ్డుకుం టున్నారని వారి స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. యేసు క్రీస్తు విగ్రహాలను, శిలువలను ధ్వంసం చేస్తూ క్రైస్తవుల మనోభావాల ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు. కొంత మంది దుండగులు అన్నారు. మనము స్వతంత్ర భారతదేశంలో ఏ మతనైనా స్వీకరించవచ్చని క్రైస్తవం అంటే మతం కాదు పరలోకానికి శాంతి మార్గమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 8

గురువారం,21,ఆగస్ట్ 2025

# ఏడాది పాలనలోనే ప్రజా మన్ననలు పొందాం.

## ఇదే స్ఫూర్తితో ముందు కెళుతూప్రజలతో మమేకమవుదాం.

## పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన టిడిపి నేతలు సత్యం, గన్ని కృష్ణ

ప్రజాభూమి, రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని చేపట్టిన సుపరిపాలనలో



తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం అయ్యిందని, ఇదే స్పూర్తితో భవిష్యత్తు కాలంలోనూ పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ నేతలు వాసంశెట్టి సత్యం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి పార్టీ పట్ల ప్రజలునమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, వారి నమ్మకం వమ్ము కాకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే హామీలన్నీ అమలు చేసి ప్రజల ఆశీస్సులు పొందామన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త, అనుభవశాలి అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా రేయింబవళ్లు పనిచేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇదే ఉత్సాహంతో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్,బూత్ ఇన్చార్జులు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ, వైసీపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని కొత్త కమిటీలను పరిశీలకుల ఆధ్వర్యంలో విజయవంతంగా నియమించామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రపురం నియోజవర్గ పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేయలేని అభివృద్ధి, సంక్షేమం ఏడాది కాలంలోనే చేసి చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో గాడి తప్పిన ఆర్థిక పరిస్థితిని సరిచేసి సుపరి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు మెండైన సంతోషంతో ఉన్నరన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తెచ్చేందుకు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం కాకినాడ జిల్లా రెండవ మహాసభలు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 రెండు రోజుల పాటు జరగనున్నాయని, ఈ సందర్భంగా మహాసభల పోస్టర్ ను స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాసభలు జయప్రదానికి తన వంతు సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 23వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన పెద్దాపురంలో జరుగుతున్న సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందించే ఏర్పాటును ఎమ్మెల్యే నెహ్రూ జిల్లా కలెక్టర్ సాగిలి మోహన్ తో చర్చించారు. ఈ సందర్భంగా సంఘం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ,2020లో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ తీవ్ర అన్యాయం చేశారన్నారు. అప్పటినుండి ఏ ప్రమాదంలో కార్మికుల చనిపోయినా కార్మికుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సంక్షేమ బోర్డు పథకాలు అమలులోకి వస్తే కొంతమేర కార్మికుల ప్రయోజనాలు నెరవేరుతాయని, తక్షణం సంక్షేమ బోర్డు అమలకు ఆటంకంగా ఉన్న జగన్ ఉత్తర్యులు 1214 మెమో సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుండి పెండింగ్ లో ఉన్న క్లైమూల పరిహారాలను కార్మికులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, శ్రీ వినాయక రావులమ్మతల్లి తాపిమేస్త్రి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు, ప్రెసిడెంట్ కొల్లి సత్తిబాబు, సెక్రటరీ కెంగం దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కెంగం బుజ్జి, జనపరెడ్డి రమణ, పైడి యేసు, రామచంద్రపురం సత్తిబాబు, ఎలక్ట్రిషియన్ సంఘం ఈర్లు శ్రీను, సాయి విజయదుర్గ తాపీ మేస్త్రుల సంఘం ప్రెసిడెంట్ నగమల్ల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## కడవకల్లు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు 175000 విలువగల ఫర్నిచర్, కంప్యూటర్ వితరణ

ప్రజాభూమి, పుట్లూరు



ఐడిబిఐ తాడిపత్రి బ్రాంచ్ .మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల కడవకల్.( మెయిన్ ). కు 175000/బి విలువగల విలువగల కంప్యూటర్ మరియు ఫర్నిచర్ మైక్ విత్ స్పీకర్ మొదలైన వాటిని బుధవారం బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు వారు అందించిన సహకారం మర్చిపోలేము అని విద్యార్థులకు కంప్యూటర్లు ఇవ్వడం వలన లోకజ్ఞానం తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆమె ఐడిబిఐ బ్యాంక్ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అందుకు జరిగిన సమావేశంలో ఐడిబిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఆర్ .సాయి కృష్ణ ,తాడిపత్రి బ్రాంచ్ మేనేజర్ ఎస్. చంద్రశేఖర్ అసిస్టెంట్ మేనేజరు డి. వెంకట అవినాష్ మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎం .ప్రేమ్ కుమార్ ., ఎస్ఎంసి చైర్మన్ టి. నాగ మునేంద్ర ప్రధానోపాధ్యాయులు సి. వెంకటరామిరెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# పూర్తయిన నన్నయ నూతన భవన నిర్మాణాలు

## వి.సి ప్రసన్న శ్రీ కి భవనాల పత్రాలను అందజేసిన ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్టిక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ఆదికవి నన్నయ యూనివర్సిటీ నూతనంగా నిర్మించిన భవనాలను పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనాన్ని మరియు యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ భవనాలను అధికారులు పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు. తరువాత వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని కలిసి భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని నూతన భవనాల పత్రాలను అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ విశ్వవిద్యాలయ నిధుల నుండి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనాన్ని రూ. 20.05 కోట్లుతో, ఎగ్జామినేషన్స్ భవానాన్ని రూ. 8.25 కోట్లుతో ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. వారు నిర్మాణాలు పూర్తి చేశారని చెప్పారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. చక్కగా భవన నిర్మాణాలు పూర్తి చేసిన కంట్రాక్టర్లను, పర్యావేక్షించిన అధికారులను వీసీ అభినందించారు.

ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. చైర్మన్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎగ్జామినేషన్స్ భవనాలను పరిశీలించామని, చాలా అద్భుతంగా నాణ్యతగా నిర్మాణాలు చేపట్టారని, యుటిలేజేషన్ సర్టిఫికెట్టును అందజేశామని తెలిపారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు ఎంతో సహకారాన్ని అందజేసి పర్యావేక్షించారని చెప్పారు. ఈ రెండు భవనాలు యూనివర్సిటీకి చిహ్నాలుగా మారతాయని అన్నారు. ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.వి. ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్సిటీలో చేపట్టిన రెండు భవన నిర్మాణాల పనులు నాణ్యతగా పూర్తి చేశామని, త్వరలో విశ్వవిద్యాలయంలో మరిన్ని నిర్మాణాలు చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నామని తెలియజేశారు. అనంతరం రిజిస్ట్రార్ కె.వి.స్వామి విశ్వవిద్యాలయంలో చక్కని నిర్మాణాలు చేపట్టిన ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. చైర్మన్ ఎస్. రాజశేఖర్, చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.వి.ఎస్.వి .ప్రసాద్ లను శాలువాతో సన్మానించి నన్నయ జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఆర్.జయకర్, యూనివర్సిటీ ఇంజనీర్ పి. ప్రేమ్ చంద్, కంట్రాక్టర్ పి.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని పుష్పాంజలి కార్యక్రమం గంబుసియా చేపల వదిలివేతతో దోమల నియంత్రణ చర్యలు - డి ఎమ్ హెచ్ వో డా కె వెంకటేశ్వర రావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహిస్తారు. ఆగస్టు 20, 1897లో సికింద్రాబాద్ పరిశోధన సంస్థలో బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ ఆడ ఎనాఫిలిస్ దోమ జీర్ణాశయంలో ప్లాస్మోడియం పరాన్నజీవిని గుర్తించారు. ఈ ఆవిష్కరణ గౌరవార్థం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతీ ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించిందనీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె వెంకటేశ్వర రావు తెలిపారు. బుధవారం ఉదయం రాజవోలు గ్రామంలో చెరువులో గంబుసియా చేపల వదిలివేత కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి శ్రీమతి ఏ. జ్ఞానశ్రీ మరియు సిబ్బంది కలిసి సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లాలోని చెరువులు, నీటి గుంటల్లో మూడు లక్షల యాభై వేల గంబుసియా చేపలను వదిలి దోమల అభివృద్ధిని నియంత్రించే కార్యక్రమం చేపట్టారు.
మలేరియా వ్యాధి పరిశోధనలో రాస్ చేసిన కృషి ఫలితంగా అనేక మందులను అభివృద్ధి చేసి అనేక ప్రాణాలను రక్షించడం సాధ్యమైంది. ఆయనకు 1902లో నోబెల్ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. అదేవిధంగా "సర్" బిరుదు ఆయనకు మరింత గౌరవం చేకూర్చింది. ఈ రోజు పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో దోమల వల్ల సంక్రమించే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ ఏటా సుమారు 5 లక్షల మరణాలు మలేరియాతో జరుగుతున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యంతో మలేరియా రహిత భారతదేశం సాధించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్యశాఖ ముందుకు అడుగులు వేస్తోంది

# విచ్చలవిడిగా పురవీధుల్లో పందులు స్వైర విహారం

**భయ బ్రాంతులకు గురవుతున్న ప్రజలు.**

**అడ్డు అదుపు లేకుండా తిరుగుతున్న వరాహాలు.**


**ఇళ్లల్లోకి చొరభడుతున్నా పట్టించుకోని అధికారులు.**

**గొల్లపాలెంలో ఏ వీధి చూసిన ఇదే తంతు.**

ప్రజాభూమి,కాజులూరు.



గ్రామ పురవీధుల్లో వరహాలు (పందులు)అడ్డు అదుపు లేకుండా తిరగడంతో ఆయాచోట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అంతటితో ఆగకుండా ఇళ్లల్లో సైతం చొరబడి పోవడం మరింతగా పందుల ఈ స్వైర విహారానికి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం లో ఈ తరహా తంతు గ్రామంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా పందులు స్వైర విహారం చేయడం పరిపాటైయిపోయింది. అయితే ఇలా విచ్చలవిడిగా నిత్యం స్వైర విహారలు చేస్తున్న పందుల విషయంలో



అధికారులు పట్టినట్లు వ్యవహరించడం గ్రామంలో ప్రజలు భయబ్రాంతులకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న ఇళ్లల్లో ఎప్పుడూ ఏం జరుగుతుందో అన్నటువంటి భయానికి గురవుతూ బిక్కు బిక్కుమంటూ పందులు వస్తుంటే చాలు ఏం చేయాలో దిక్కు చేస్తున్న పరిస్థితి దాపురించింది. దీనికి తోడు ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా ఇలా విచ్చలవిడిగా పురవీధుల్లో పందులు తిరుగుతుంటే ఎప్పుడు ఏ రోగాల బారిన పడతామన్న భయం కూడా ప్రజల్లో వెంటాడుతోంది. అయితే ఈ విషయంలో పలుమార్లు గ్రామంలో పందుల పెంపకం దారులకు సంబంధిత పంచాయతీ అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికి ఖాతర చేయకుండా పదే పదే ఇలా పందులను గ్రామంలోకి వదిలివేయడం పట్ల గ్రామంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా అధికారులు ఈ విషయంలో స్పందించి పందుల అను పురవీధుల్లో తెరకుండా అరికట్టే చర్యలు చేపట్టాలని గొల్లపాలెం గ్రామంలో ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన జగ్గంపేట పద్మశాలి సంఘం


ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు గిడుతూరి సత్యనారాయణ(ఆయిల్ స్వామి) ఆధ్వర్యంలో మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జీను మణి బాబు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వంగా కలిశామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సహకారంతో పద్మశాలి సంఘానికి ఒక కమ్యూనిటీ హాలు పైడితల్లమ్మ గుడి పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో మీ కార్యక్రమాలన్నీ రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తానని మణి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పనగంటి సత్తిరాజు, జామిశెట్టి వెంకటరమణ, జక్కా శ్రీను, నీలం రాము, ఈడిశెట్టి కొండబాబు, ఆకుల అప్పలకొండ, ఆకుల విజయకుమార్, గుల్ల ప్రసాద్, ఆకుల దేవయ్య, జక్కా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛను పునరుద్ధరణ కొరకు మరొక అవకాశం

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలంలో 2025 జనవరి నుండి వివిద తేదీల యందు రివెరిఫికెషన్ చేసిన వికలాంగుల పింఛను దారులలో 133 మందికి వివిధ కారణములతో అనర్హులుగా గుర్తించి, పింఛన్లు నిలుపుదల చేయుచూ సచివాలయముల ద్వారా నోటీసులు జారీ చేయబడినవి. అయితే ప్రభుత్వం వారు ఈ విధముగా నిలుపదల చేయబడిన ఫించను దారుల యందు అర్హులు ఎవరైనా ఉన్నట్లైన యెడల వారి ఫించను పునరుద్ధరించు కొనుటకు మరొక అవకాశం కల్పించారని ఎంపీడీవో కర్రి చంద్రరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయముల ద్వారా నోటీసులు అందిన 30రోజులలోపు మండల పరిషత్ కార్యాలయము నందు రివెరిఫికెషన్ కొరకు ధరఖాస్తు చేసుకొనవచ్చునని తెలియజేశారు. ధరఖాస్తు దారులు ధరఖాస్తు తో పాటు ఆధార కార్డు నకలు,సదరం సర్టిఫికేట్ నకలు, నోటీసు జత చేసి ధారఖాస్తు చేసుకొనవలెనని సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఆదిత్య విద్యార్థుల స్టార్టప్‌లకు అభినందనలు

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు రాజమండ్రి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ప్రా ర ం బ ో త్స వ కార్యక్రమంలో తమ స్టార్టప్‌లను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హైడ్రో ట్రైబ్ ప్రైవేట్ లిమిటెడ్, అకురో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ సిటిఎంఎం మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహా ఇతర ఆవిష్కరణత్మక ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖా మాత్యులు నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, చైతన్య రాజు,అధికారులు హాజరై స్టార్టప్ స్టాల్స్‌ను సందర్శించి, విద్యార్థుల సృజనాత్మకతను మెచ్చుకొని అభినందనలు తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ - 2025

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కేసి ఓవర్సీస్ సహకారంతో విశ్వేశ్వరయ్య భవన్ (ఏసీఈటి సెమినార్ హాల్) లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ – 2025 ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యావకాశాలను అన్వేషించాలనుకునే ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ప్రో–చాన్సలర్ డా ఎం శ్రీవాస్ రెడ్డి ప్రారంభించారు. ప్రో వైస్–చాన్సలర్స్ డా ఎస్ రమాశ్రీ, డా ఎ రమేష్,డా రవి మరియు రిజిస్ట్రార్ డా సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి గ్లోబల్ అకాడమిక్ అనుభవం ఎంత ముఖ్యమో వారు తమ ప్రసంగంలో వివరించారు. ఈ ఎడ్యుకేషన్ ఫేర్ లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని, ఉన్నత విద్యావకాశాలు, స్కాలర్‌షిప్‌లు, మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.

## రాజుపాలెం-రామవరం రోడ్డు వేయాలంటూ వైసీపీ ఇంచార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రాజుపాలెం నుండి రామవరం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి,జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక ప్రజలు రోడ్లపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై ప్రయాణం చేస్తూ పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని,ప్రస్తుత పాలకులు,సంబంధిత అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. నా పదవి కాలంలో ఈ రోడ్డుని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పలుమార్లు అభివృద్ధి పనులు చేపట్టానని,మన ప్రక్కనున్న నియోజకవర్గాల్లో గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యేలు రోడ్ల నిర్మాణానికి కృషి చేసి అభివృద్ధి చేసారని కానీ ఆ సమయంలో ఉన్న జగ్గంపేట ఎమ్మెల్యే అసమర్థత వల్లే ఈ రోడ్లకు ఇప్పుడు దుస్థితి వచ్చిందన్నారు.. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు,కరుటూరి శ్రీనివాస్,తేజోమూర్తుల జగదీష్ శర్మ,కిర్లంపూడి,జగ్గంపేట మండలాల పార్టీ అధ్యక్షులు పెనగంటి రాజేష్,రావుల గణేష్ రాజా, తామరాడ,పాలెం,వీరవరం సర్పంచులు తోట అయ్యన్న,అడబాల సుబ్బారాయుడు, అంబటి బొజ్జమ్మ,తేజోమూర్తుల జగదీష్ శర్మ,అంబటి బొజ్జమ్మ,ఓలేటి రాజేశ్వరరావు,పాముల చంటిబాబు,వేగి రామకృష్ణ,కర్రి వెంకటరమణ, ఆదారి మహేష్,ఆరిశ సత్యనారాయణ,కాపువరపు వెంకటరమణ, కాపవరపు ప్రసాద్,అంబటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677